E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 159 (కాంప్లిమెంటరీ కాపీ) 27-3 - 2024 పేజీలు : 12

Digital Edition

విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



## తుక్కుగూడ నుంచి దేశ రాజకీయాలకు శంఖారావం పూరిస్తాం: సీఎం రేవంత్ రెడ్డి

తుక్కుగూడలో ఏప్రిల్ 6 లేదా 7వ తేదీన కాంగ్రెస్ జాతీయస్థాయి సభ ఉంటుందని వెల్లడికర్ణాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయాల స్ఫూర్తితో జాతీయస్థాయిలో గ్యారెంటీల ప్రకటన ఉంటుందన్న సీఎం లోక్ సభ ఎన్నికలు 100 రోజుల పాలనకు రెఫరెండం అన్న రేవంత్ రెడ్డి తుక్కుగూడ నుంచి దేశ రాజకీయాలకు శంఖారావం పూరిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతల సమావేశంలో పాల్గొన్నారు. 2లో



# కింగ్..ఎవరు?

## ఎన్డీఏ వర్సెస్ ఇండియా

హైదరాబాద్, : జనరల్? ఎలక్షన్స్? జరుగుతున్న వేళ దేశవ్యాప్తంగా రాజకీయ యుద్ధ వాతావరణం కనిపిస్తోంది. రెండు ప్రధాన రాజకీయ కూటములకు నేతృత్వం వహిస్తున్న భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీ తమ తమ సత్తా చాటుకునేందుకు పోటాపోటీ యత్నాలు చేస్తున్నాయి. మొత్తం ఏడు దశల్లో పోలింగ్? జరగనుంది. ఈసారి గెలిచి హ్యాట్రిక్? కొట్టాలని బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ ప్లాన్స్? వేస్తోంది. వివరాలు 2లో



## వరుణ్ గాంధీకి నో చాన్స్ బిజెపి అయిదో జాబితా విడుదల

2లో

# తీహార్ జైలుకు కవిత!



## ఎమ్మెల్సీ కవితకు బిగ్ షాక్..తీహార్ జైలుకు తరలింపు

హైదరాబాద్ : ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో బిగ్ షాక్ తగిలింది. ఈ కేసులో కవితకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు రౌస్ ఎవెన్యూ కోర్టు నిరాకరించింది.

వివరాలు 2లో



## ఏప్రిల్ 8 నుంచి 17 వరకు హాలిడేస్!

ఏప్రిల్ 20వ తేది నుంచే సమ్మర్ హాలిడేస్

జూన్ 13నుంచి కొత్త అకాడమిక్ ఇయర్ ప్రారంభం

ఈసారి వేసవి సెలవులు ఏకంగా 50 రోజులు

వార్షిక పరీక్షలు త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు

ఏపీ, తెలంగాణాలలోని పాఠశాలల్లో ఒంటి పూట బడులు కొనసాగుతన్నాయి. అలాగే ఎండలు విపరీతంగా ఉన్న సందర్భంగా ఈసారి వేసవి సెలవులు కూడా తొందరగా వచ్చే అవకాశాలున్నాయి. ఏప్రిల్ నెలలో పాఠశాలలు, కాలేజీలకు వరుస సెలువులు రానున్నాయి. వివరాలు 2లో




## నౌక ఢీకొని కుప్పకూలిన బ్రిడ్జ్.. 20 మంది గల్లంతు

హైదరాబాద్:

అమెరికాలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. నౌక ఢీకొనడం)తో బాల్టిమోర్ నగరంలో బ్రిడ్జ్ కూలిపోయింది. 'నౌక ఢీకొనడంతో ఫ్రాన్సిస్ స్కాట్ కీ బ్రిడ్జ్ కూలిపోయింది' అని మేరీలాండ్ ట్రాన్స్‌పోర్టేషన్ అథారిటీ ఎక్స్ (ట్విటర్)లో తెలిపింది. వివరాలు 2లో

# కింగ్..ఎవరు? :
# ఎన్డీఏ వర్సెస్ ఇండియా

హైదరాబాద్, : జనరల్? ఎలక్షన్స్? జరుగుతున్న వేళ దేశవ్యాప్తంగా రాజకీయ యుద్ధ వాతావరణం కనిపిస్తోంది. రెండు ప్రధాన రాజకీయ కూటములకు నేతృత్వం వహిస్తున్న భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీ తమ తమ సత్తా చాటుకునేందుకు పోటాపోటీ యత్నాలు చేస్తున్నాయి. మొత్తం ఏడు దశల్లో పోలింగ్? జరగనుంది. ఈసారి గెలిచి హ్యాట్రిక్? కొట్టాలని బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ ప్లాన్స్? వేస్తోంది. అయితే.. మోదీ హవానీ అడ్డుకోవాలని ఇండియా కూటమి యత్నిస్తోంది. తూర్పు భారతంలోని 7 రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు, బీజేపీకి పట్టు ఉన్నట్టు కనిపిస్తోంది. ముఖ్యంగా హిమంత బిశ్వశర్మ నేతృత్వంలో అసోంలో బీజేపీ బలంగా ఉంది. ఇక్కడ ఇండియా కూటమి ఏ మేరకు ప్రభావం చూపిస్తుందో చూడాలి. పైగా 2023 మణిపూర్? హింస తర్వాత ఈశాన్య భారతంలో జరుగుతున్న తొలి ఎన్నికలు ఇవి. అందుకని ఏ పార్టీకి ఏ రాష్ట్రంలో ఎంతమేర బలం ఉందనే విషయాన్ని ఓ సారి పరిశీలిస్తే..

**దక్షిణ భారతం..**

**తమిళనాడు :**

ఇక్కడ మొత్తం 39 సీట్లు ఉన్నాయి. 2019 లోక్?సభ ఎన్నికల్లో.. డీఎంకే- కాంగ్రెస్? కూటమికి 38 సీట్లు వచ్చాయి. అన్నాడీఎంకే-కాంగ్రెస్? కూటమి ఒక్క సీటుతో సరిపెట్టుకుంది. బీజేపీ ఖాతా తెరవలేదు. తమిళనాడులో ఇండియా కూటమి బలంగా కనిపిస్తోంది. అన్నాడీఎంకే బలహీనపడటం, బీజేపీతో తెగదెంపులు చేసుకోవడం కూడా.. ఇండియా కూటమికి కలిసి వచ్చే విషయం అని రాజకీయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**కేరళ :**

కేరళలో 20 లోక్?సభ సీట్లున్నాయి. గత ఎలక్షన్?లో కాంగ్రెస్? నేతృత్వంలోని యూడీఎఫ్? హవా కొనసాగింది. 20 స్థానాల్లో.. 19 చోట్ల గెలిచింది. కాగా, ఆ తర్వాత రాజకీయ సమీకరణలు మారాయి. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐఎం గెలుపొందింది. ఇండియా కూటమిలో సీపీఐ-కాంగ్రెస్ కలిసి పనిచేస్తున్నాయి. మరి ఈ రాష్ట్రంలో ఫైట్? ఎలా ఉంటుందో చూడాలి. ఇక బీజేపీకి.. ఇక్కడా పెద్దగా బలం లేదు.

కర్నాటక :

కర్నాటకలో మొత్తం 28 సీట్లున్నాయి. 2019 లోక్?సభ ఎన్నికల్లో బీజేపీ హవా కొనసాగింది. 28 స్థానాల్లోని 25చోట్ల కమలదళం గెలిచింది. ఒక చోట బీజేపీ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థి గెలిచారు. కానీ, ఈ రాష్ట్రంలో కూడా ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ సమీకరణలు మారిపోయాయి. కాంగ్రెస్? ఘన విజయం సాధించింది. బీజేపీ దారుణంగా విఫలైంది. ఇక.. ఇప్పుడు జేడీఎస్?తో బీజేపీ కలిసింది. అయితే.. రాష్ట్రంలో కాంగ్రెస్? బలంగా ఉంది. బీజేపీ కూడా కాంగ్రెస్?ని ఢీకొట్టే దూరంలోనే ఉంది.

**తెలంగాణ :**

తెలంగాణలో మొత్తం 17 లోక్?సభ సీట్లున్నాయి. గత ఎన్నికల్లో టీఆర్?ఎస్? 9, కాంగ్రెస్?-3, బీజేపీ-4 చోట్ల గెలిచాయి. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్?ఎస్? ఘోరంగా విఫలమైంది. ఈ ప్రభావం లోక్?సభ ఎన్నికలపైనా ఉంటుందని అంచనాలున్నాయి. కీలక నేతలు వలస వెళ్లిపోతున్నారు. అదే సమయంలో కాంగ్రెస్? బలంగా పుంజుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికల దూకుడును లోక్?సభ ఎన్నికల్లోనూ ప్రదర్శించాలని పార్టీ కేడర్? తహతహలాడుతోంది. రాష్ట్రంలో బీజేపీ ఏ మేరకు ప్రదర్శన చేస్తుందో వేచి చూడాలి.

**ఆంధ్రప్రదేశ్? :**

ఆంధ్రప్రదేశ్?లో మొత్తం 25 లోక్?సభ సీట్లున్నాయి. గత ఎన్నికల్లో వైసీపీ ప్రభంజనం సృష్టించింది. అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్?సభ ఎన్నికల్లో దుమ్మురేపింది. 25 సీట్లల్లో 22 చోట్ల గెలిచింది. టీడీపీ కేవలం 3 సీట్లతో సరిపెట్టుకుంది. జనసేన, బీజేపీ ఖాతా తెరవలేదు. అయితే.. ఈసారి మూడు విపక్ష పార్టీలు పొత్తుగా ప్రజల్లోకి వెళ్లనున్నాయి. మరి ఇది ఏ మేరకు ప్రభావితం చేస్తుందో చూడాలి.

**ఉత్తర భారతం..**

**బీహార్? :**

ఇక్కడ 40 లోక్?సభ సీట్లున్నాయి.గత ఎన్నికలలో బీజేపీ 17, జేడీయూ 16 చోట్ల గెలిచాయి. కాంగ్రెస్? ఒక్కటంటే, ఒక్క చోట విజయం సాధించింది. ఇక నితీశ్? కుమార్? రూపంలో ఇండియా కూటమి అతిపెద్ద షాక్? తగిలింది. కూటమిలో కీలకంగా ఉన్న ఆయన.. చివరి నిమిషంలో ఎన్?డీలోకి స్విచ్? అయ్యారు. ఈ పరిణామాలతో రాష్ట్రంలో ఎన్?డీఏ బలం మరింత పెరిగింది.

**ఛత్తీస్?గఢ్? :**

ఛత్తీస్?గఢ్?లో మొత్తం 11 సీట్లున్నాయి. గత ఎన్నికల్లో బీజేపీకి 9 సీట్లు దక్కాయి. కాంగ్రెస్? 2 చోట్ల గెలిచింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో.. కాంగ్రెస్? అనూహ్య రీతిలో ఓటమి పాలైంది. బీజేపీ అనూహ్యంగా పుంజుకుంది.

**ఢిల్లీ :**

ఇక్కడ మొత్తం 7 సీట్లున్నాయి. గత ఎన్నికల్లో బీజేపీ 7 చోట్ల గెలిచి క్లీన్? స్వీప్? చేసింది. ఆమ్? ఆద్మీ షాక్?కు గురైంది. కానీ ఇండియా కూటమి ఆశలు కేజ్రీవాల్?పై భారీగానే ఉన్నాయి. ఇండియా కూటమిలో ఆయన భాగంగా ఉన్నారు. ఢిల్లీ ప్రజలను ఆకట్టుకునేందుకు తీవ్రంగా కృషిచేస్తున్నారు.

**గోవా :**

గోవాలో రెండు సీట్లున్నాయి. గత ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్?కి తలోక సీటు వచ్చింది. ఇక్కడ బీజేపీ బలంగా కనిపిస్తోంది. ప్రమోద్? సావంత్? నేతృత్వంలో కమలదళం బలంగా ముందుకు వెళుతోంది.

**గుజరాత్ ?:**

గుజరాత్?లో 26 సీట్లున్నాయి. అనాదిగా.. ఇది బీజేపీ కంచుకోట అన్న విషయం తెలిసిందే.. గత ఎన్నికల్లోనూ ఇక్కడ 26 సీట్లను వెనకేసుకుంది బీజేపీ. ఈసారి కూడా అదే రిపీట్? అయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇక్కడ కాంగ్రెస్?, ఆమ్? ఆద్మీకి పెద్దగా బలం లేదు.

హరియాణా :

హరియామాలో మొత్తం 10 సీట్లల్లో.. 2019లో బీజేపీ 10 సీట్లు గెలిచింది. ఇక్కడ పార్టీ కేడర్? బలంగా ఉంది. కానీ, ఇటీవలి కాలంలో చోటుచేసుకున్న పరిణామాలు.. కాస్త ఆందోళనకరంగా ఉన్నాయి. సీఎం పదవికి ఖట్టర్ రాజీనామా చేశారు?. జేజేపీతో పొత్తును తెంచుకుని, బీజేపీ మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ ప్రభావం లోక్?సభ ఎన్నికలపై ఏ మేరకు ఉంటుందో చూడాలి.

హిమాచల్?ప్రదేశ్? :

4 సీట్లున్న హిమాచల్? ప్రదేశ్?కి.. 2019లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ అన్ని చోట్లా గెలిచింది. కాంగ్రెస్? ఖాతా తెరవలేదు. కానీ, ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్? అనూహ్యంగా గెలిచి, పార్టీ బలంగా ఉన్నట్టు నిరూపించింది. ఆ తర్వాత పార్టీలో సంక్షోభం ఏర్పడింది. అదే అవకాశమని బీజేపీ భావిస్తోంది.

జమ్ముకశ్మీర్? :

ఇక్కడ 6 సీట్లున్నాయి. 2019 ఎన్నికల్లో బీజేపీ 3 చోట్ల విజయం సాధించింది. నేషనల్? కాన్ఫరెన్స్? 3 చోట్ల గెలిచింది. కానీ, 2019 తర్వాత ఇక్కడ పరిస్థితులు చాలా మారిపోయాయి. ఆర్టికల్? 370 రద్దు నేపథ్యంలో విపక్షాలన్నీ ఏకమయ్యాయి. మరి వీరిని బీజేపీ ఏ మేరకు అడ్డుకుంటుందో చూడాలి. ఒకవేళ ఇక్కడ బీజేపీ మంచి ప్రదర్శన చేయగలిగితే.. ఆర్టికల్? 370 నిర్ణయం సరైనదే అని స్పష్టమయ్యే అవకాశం కూడా ఉంది.

జార?ండ్ ?:

జారఖండ్?లో 14 లోక్?సభ సీట్లున్నాయి. బీజేపీ 11 చోట్ల గెలిచింది. ఝార?ండ్? ముక్త్? మోర్చా 1 చోట, కాంగ్రెస్? 1 చోట, ఆల్? ఝార?ండ్? స్టూడెంట్? యూనియన్? ఒక చోట గెలిచింది. హేమంత్? సొరేన్? జైలుకు వెళ్లడంతో ఇక్కడ రాజకీయ పరిణామాల్లో మార్పు వచ్చింది. ఇక్కడ గెలవాలని కాంగ్రెస్?, బీజేపీ తీవ్రంగా కృషిచేస్తున్నాయి.

మధ్యప్రదేశ్ ?:

మధ్యప్రదేశ్?లో మొత్తం 29 లోక్?సభ సీట్లున్నాయి. గత ఎన్నికల్లో బీజేపీ 28 చోట్ల గెలవగా.. కాంగ్రెస్? 1 సీటు దక్కించుకోగలిగింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్? ఘోరంగా ఓడిపోయింది. మొన్నటి వరకు ఇక్కడ కాంగ్రెస్? బలంగా ఉంది. కానీ, ఇప్పుడు బీజేపీకి ఎడ్జ్? ఉన్నట్టు కనిపిస్తోంది.

**ఛండీగఢ్? :**

ఇక్కడ ఒక్క సీటు ఉంది. గత ఎన్నికల్లో దీన్ని కాస్త బీజేపీ గెలిచింది.

మహారాష్ట్ర :

2019 లోక్?సభ ఎన్నికల తర్వాత.. రాజకీయాల పరంగా చాలా మార్పులు చోటుచేసుకున్న రాష్ట్రం మహారాష్ట్ర. ఇక్కడి రాజకీయ చదరంగం.. దేశవ్యాప్తంగా వార్తలకెక్కింది. చూస్తుంటే.. ఇక్కడ బీజేపీ- ఏక్?నాథ్? షిండే- అజిత్? పవార్? ఎన్?సీపీ బలంగా కనిపిస్తోంది. కానీ, విపక్ష ఇండియా కూటమి కూడా మహారాష్ట్రపై ఆశలు పెట్టుకుంది! రాజకీయ దిగ్గజ శరద్? పవార్?, ఉద్ధవ్? ఠాక్రె, కాంగ్రెస్.. గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నాయి.

ఒడిశా :

ఒడిశాలో 21 లోక్?సభ సీట్లున్నాయి. నవీన్? పట్నాయక్? నేతృత్వంలోని బీజేడీకి గత ఎన్నికల్లో 12 సీట్లు వచ్చాయి. బీజేపీ 8 చోట్ల గెలిచింది. ఇండియా కూటమి ప్రభావం ఇక్కడ శూన్యం! అయితే.. బీజేడీ వర్సెస్? బీజేపీలో ఎవరు విజయం సాధిస్తారో వేచి చూడాలి! ఏది ఏమైనా.. ఎన్?డీఏ కూటమిలో లేకపోయినా.. ప్రధాని మోదీకి నవీన్? పట్నాయక్? ఎప్పుడూ మద్దతుగానే ఉంటారన్న విషయం తెలిసిందే.

పంజాబ్ ?:

ఇండియా కూటమి బలంగా ఉన్న మరో రాష్ట్రం పంజాబ్?. వాస్తవానికి.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్?ని ఓడించే ఆమ్? ఆద్మీ పార్టీ అధికారంలోకి వచ్చింది. కానీ ఇండియా కూటమిలో భాగంగా.. ఈ పార్టీలు కలిసే ఉండటం పాజిటివ్? విషయం. ఇక బీజేపీ ప్రభావం ఈ రాష్ట్రంపై అంతంత మాత్రంగానే ఉంది. పైగా.. రైతు ఉద్యమం కూడా కమలదళానికి తలనొప్పిగా మారింది. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్?-8, ఎస్?ఏడీ-2, బీజేపీ-2, ఆమ్? ఆద్మీ- 1 చోట గెలిచాయి.

రాజస్థాన్ ?:

రాజస్థాన్?లో 25 సీట్లు ఉన్నాయి. బీజేపీ 24 చోట్ల గెలిచింది. కాంగ్రెస్? ఒక్క సీటు కూడా గెలవలేదు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్? విఫలమైంది. బీజేపీ బలంగా పుంజుకుంది.

ఉత్తరాఖండ్? :

ఇక్కడ బీజేపీ బలం స్పష్టంగా కనిపిస్తోంది. గత ఎన్నికల్లోనూ.. 5 సీట్లకు, 5 చోట్ల గెలిచింది. కాంగ్రెస్? ఖాతా తెరవలేదు.

పశ్చిమ్? బెంగాల్ ?:

ఇక్కడ మొత్తం 42 సీట్లున్నాయి. గత ఎన్నికల్లో టీఎంసీకి 22 సీట్లు వచ్చాయి. కాంగ్రెస్? 2తో సరిపెట్టుకుంది. కానీ బీజేపీ.. అనూహ్యంగా పుంజుకుని 18 స్థానాలను కైవశం చేసుకుంది. ఈసారి కూడా మంచి ప్రదర్శన చేయాలని పట్టుదలతో ఉంది. ఎటొచ్చి.. ఇండియా కూటమి పరిస్థితే దారుణంగా ఉంది! కూటమిలో కీలక నేతగా ఎదిగిన మమతా బెనర్జీకి.. సీట్ల విషయంలో కాంగ్రెస్?తో సెట్? అవ్వలేదు. 42 సీట్లకు అభ్యర్థులను ప్రకటించారు. ఇది కాంగ్రెస్?కు నచ్చలేదు. మరి.. అంతర్గత కలహాలతో ప్రజల్లోకి వెళితే పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి. నిజం చెప్పాలంటే.. అసలు ఇక్కడ ఇండియా కూటమే లేదని అనుకోవాలి!

ఉత్తర్?ప్రదేశ్ ?:

యావత్? భారత దేశంలో.. లోక్?సభ విషయానికి వస్తే అత్యంత కీలక రాష్ట్రంగా ఉంటుంది ఉత్తర్? ప్రదేశ్?. ఇక్కడి 80 సీట్లల్లో.. బీజేపీ 62 చోట్ల గెలిచింది. బీఎస్?పీ 10 సీట్లు దక్కించుకుంది. ఎస్?పీకి 5, కాంగ్రెస్?కి 1 సీటు వచ్చాయి. అప్నా దళ్? (ఎస్?) ఒక సీటు పొందింది. ఉత్తర్? ప్రదేశ్?లో యోగి ఆదిత్యనాథ్? నేతృత్వంలో బీజేపీ పటిష్ఠంగా ఉంది. ఆయన్ని ఢీకొట్టేందుకు ఇండియా కూటమి అస్త్రాలను సిద్ధం చేస్తోంది. బీజేపీ ప్రదర్శన ఎలా ఉంటుందో చూడాలి. బీజేపీ గెలుపు 2019తో పీక్? అయ్యిందని, ఈసారి సీట్లు తగ్గుతాయని అంచనాలు ఉన్నాయి. కానీ.. బీజేపీ 400 టార్గెట్?కి దగ్గరగా రావాలంటే.. యూపీలో బీజేపీ బలమైన ప్రదర్శన చేయాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

# వరుణ్ గాంధీకి నో చాన్స్ : బిజెపి అయిదో జాబితా విడుదల



లోక్‌సభ ఎన్నికల వేళ అభ్యర్థులతో కూడిన ఐదో జాబితాను బీజేపీ విడుదల చేసింది. ఈ జాబితాలో ముఖ్య నేతలు, సీనియర్ నాయకులతో పాటు కొత్త వారు ఉన్నారు. ఏడు దశల్లో జరగనున్న ఈ ఎన్నికలు ఏప్రిల్ 19న ప్రారంభం కానున్నాయి. ఫలితాలు జూన్ 4న వెల్లడవుతాయి. ఈ జాబితాలో జార?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ సీతా సోరెన్ దుమ్కా స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. అయితే.. పిలిభిత్ ఎంపీ వరుణ్ గాంధీ, కేంద్ర మంత్రులు అశ్విని చౌబే, బిశ్వేశ్వర్ తుడు వంటి ముఖ్య నేతలకు బీజేపీ చాన్స్ ఇవ్వలేదు. పిలిభిత్ స్థానం నుంచి పోటీ చేసేందుకు వరుణ్ గాంధీ తీవ్ర ప్రయత్నాలు చేశారు. అయినా అధిష్టానం తలొగ్గలేదు. ఆయన స్థానంలో కాంగ్రెస్ మాజీ నేత జితిన్ ప్రసాద్‌కు అవకాశం ఇచ్చారు. అయితే.. వరుణ్ గాంధీ తల్లి మేనకా గాంధీని సుల్తాన్‌పూర్ నుంచి కొనసాగించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని పిలిభిత్ లో మొదటి దశలో ఏప్రిల్ 19న ఎన్నికలు జరుగుతాయి. ఇందుకోసం మార్చి 20నుంచి నామినేషన్ల దాఖలు ప్రారంభమైంది. కొన్నేళ్లుగా వరుణ్ గాంధీ చేస్తున్న చర్యల వల్ల ఈ ఎన్నికల్లో బీజేపీ ఆయనను పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. అయితే వరుణ్ గాంధీ ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తారా.. లేక ఎస్పీతో జట్టు కడతారా అనేది తెలియాల్సి ఉంది.

హిమచల్ ప్రదేశ్ కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేలకు సీట్లు

గుజరాత్‌లో ఐదు, కర్నాటకలో ఒక స్థానం

పశ్చిమ బెంగాల్ 2 స్థానాలకు అభ్యర్థుల ప్రకటన

లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్య?ర్థులు ఐదు జాబితాను బిజెపి విడుదల చేసింది. తాజాగా లోక్‌సభ ఎన్నికలతో పాటు హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఉప ఎన్నికలకు అభ్యర్థులను బీజేపీ ప్రకటించింది. హిమాచల్? ప్రదేశ్‌లో రాజ్యసభ ఎంపీ ఎన్నికల సందర్భంగా అధికార కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి ఆరుగురు రెబల్ ఎమ్మెల్యేలు వ్యతిరేకంగా ఓటు వేశారు. దీంతో ముగ్గురు కాంగ్రెస్, ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు వేశారు. అనంతరం హిమాచల్ కాంగ్రెస్ అనర్హత ఎమ్మెల్యేలు బీజేపీలో చేరారు. తాజాగా ప్రకటించిన బీజేపీ అభ్యర్థుల జాబితాలో వారు చోటు సంపాధించుకున్నారు. సుధీర్‌శర్మ- ధర్మశాల, రవి ఠాకుర్- లాహౌల్ అండ్ స్పితి, రాజిందర్ రానా- సుజన్‌పూర్, ఇందర్ దత్ లకాన్ పాల్- బర్సార్, చైతన్య శర్మ- గాగ్రెట్, దేవిందర్ కుమార్ భుట్టో- కుట్లేహర్ స్థానాల్లో బరిలోకి దిగనున్నారు. ఈ ఆరు స్థానాలకు ఏడు విడతలో భాగంగా జూన్ 1న పోలింగ్ జరగనుంది. అదే రోజు హిమాచల్‌ప్రదేశ్‌లోని నాలుగు లోక్‌సభ స్థానాలకు కూడా పోలింగ్ జరగనుంది. ఇక గుజరాత్‌లో ఐదు స్థానాలు, కర్ణాటకలో ఒక స్థానం, పశ్చిమ బెంగాల్‌లో రెండు స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు ప్రకటించింది.

# ఏప్రిల్ 8 నుంచి 17 వరకు హాలిడేస్!

ఏప్రిల్ 20వ తేది నుంచే సమ్మర్ హాలిడేస్

జూన్ 13నుంచి కొత్త అకాడమిక్ ఇయర్ ప్రారంభం

ఈసారి వేసవి సెలవులు ఏకంగా 50 రోజులు

వార్షిక పరీక్షలు త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు

ఏపీ, తెలంగాణాలలోని పాఠశాలల్లో ఒంటి పూట బడులు కొనసాగుతన్నాయి. అలాగే ఎండలు విపరీతంగా ఉన్న సందర్భంగా ఈసారి వేసవి సెలవులు కూడా తొందరగా వచ్చే అవకాశాలున్నాయి. ఏప్రిల్ నెలలో పాఠశాలలు, కాలేజీలకు వరుస సెలువులు రానున్నాయి. ఉగాది, రంజాన్, శ్రీరామనవమి సందర్భంగా వారం రోజుల్లో వరుసగా 4 రోజులు సెలవులు ఉండబోతున్నాయి. వీటితో పాటు.. రెండో శనివారం, ఆదివారం కూడా ఉండటంతో.. ఏప్రిల్ 8 నుంచి ఏప్రిల్ 17 వరకు వరుసగా స్కూళ్లకు సెలవులు రానున్నాయి. అలాగే కాలేజీలకు కూడా సెలవులు ఇవ్వనున్నారు.

వేసవి సెలవులు కూడా.. ఏప్రిల్ 18 లేదా ఏప్రిల్ 20 నుంచి ఇవ్వనున్నట్లు సమాచారం. దాదాపు స్కూల్స్‌కి 50 రోజులు పాటు ఈ సారి సెలవులు ఉండే అవకాశం ఉంది. గత ఏడాది కంటే ఈ సారి వేసవి సెలవులు ఎక్కువగా ఇచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వార్షిక పరీక్షలను త్వరగా పూర్తి చేయాలని విద్యా శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇక జూన్ 13న కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది.

# తుక్కుగూడ నుంచి దేశ రాజకీయాలకు శంఖారావం పూరిస్తాం: సీఎం రేవంత్ రెడ్డి

తుక్కుగూడలో ఏప్రిల్ 6 లేదా 7వ తేదీన కాంగ్రెస్ జాతీయస్థాయి సభ ఉంటుందని వెల్లడికర్ణాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయాల

స్ఫూర్తితో జాతీయస్థాయిలో గ్యారెంటీల ప్రకటన ఉంటుందన్న సీఎం

లోక్ సభ ఎన్నికలు 100 రోజుల పాలనకు రెఫరెండం అన్న రేవంత్ రెడ్డి

తుక్కుగూడ నుంచి దేశ రాజకీయాలకు శంఖారావం పూరిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తుక్కుగూడలో ఏప్రిల్ 6 లేదా 7వ తేదీన కాంగ్రెస్ జాతీయస్థాయి సభ ఉంటుందన్నారు. కర్ణాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయాల స్ఫూర్తితో జాతీయస్థాయిలో గ్యారెంటీల ప్రకటన ఉంటుందన్నారు.

తుక్కుగూడ సభలోనే జాతీయస్థాయి గ్యారెంటీలపై ప్రకటన చేస్తారని తెలిపారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనాయకుడు రాహుల్ గాంధీ హాజరవుతారన్నారు. లోక్ సభ ఎన్నికల్లో 14 స్థానాలు గెలుచుకోవాలని వ్యాఖ్యానించారు. మన 100 రోజుల పాలనకు ఈ ఎన్నికలు రెఫరెండమని చెప్పారు. స్థానిక నేతల నుంచి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే ఎంపీ అభ్యర్థుల ఎంపిక జరిగిందన్నారు. చేవెళ్ల, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాలకు ఒకదానితో మరొకదానికి సంబంధం ఉందన్నారు.

ప్రధాని మోదీ తన పదేళ్ల కాలంలో తెలంగాణకు ఏం చేశారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. గుజరాత్‌కు బుల్లెట్ రైలు తీసుకువెళ్తున్న మోదీ వికారాబాద్‌కు కనీసం ఎంఎంటీఎస్ కూడా తీసుకు రాలేదని విమర్శించారు. సబర్మతి రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేసిన మోదీ.. మూసీ రివర్ ఫ్రంట్‌కు మాత్రం నిధులివ్వలేదన్నారు. అసలు ఏం చూసి మోదీకి ఓటు వేయాలి? అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తేనే ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు బిగ్ షాక్..తీహార్ జైలుకు తరలింపు

హైదరాబాద్ : ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో బిగ్ షాక్ తగిలింది. ఈ కేసులో కవితకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు రౌస్ ఎవెన్యూ కోర్టు నిరాకరించింది. ఆమెకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. ఈ మేరకు కవితను తీహార్ జైలుకు తరలించాలని అధికారులను ఆదేశించింది. దీంతో ఏప్రిల్ 9వ వరకు కవిత తీహార్ జైలులో ఉండనున్నారు. జ్యుడిషియల్ రిమాండ్ నేపథ్యంలో జైలుకు తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై ఏప్రిల్ 1న విచారణ చేపడతామని రౌస్ ఎవెన్యూ న్యాయస్థానం స్పష్టం చేసింది.

# ఫసల్ బీమాకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

వచ్చే వానాకాలం సీజన్ నుంచి తెలంగాణలో అమలు

వివరాలు సేకరిస్తున్న రేవంత్ సర్కార్

కేసీఆర్ పాలనతో పసల్ బీమాకు నో ఎంట్రీ

రేవంత్ వినతితో ఓకే చెప్పిన కేంద్ర ప్రభుత్వం




తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేయాలని రేవంత్ ప్రభుత్వం చేసిన వినతికి కేంద్రం సానుకూలంగా స్పందించింది. వచ్చే వానాకాలం సీజన్ నుండి ఫసల్ బీమా అమలు చేసే అవకాశం ఉంది. ఈ పథకం రైతులకు అనుకూలంగా లేదని బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యతిరేకించగా.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధం అయ్యింది. వచ్చే వానాకాలం నుంచి ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయిస్తూ, అనుమతి కోరుతూ కేంద్రానికి లేఖ రాసింది. దీనికి కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని వ్యవసాయశాఖ వర్గాలు తెలిపాయి.ఈసీ అనుమతి తప్పనిసరి..ఆహార ధాన్యాల పంటలకు 2 శాతం, వాణిజ్య పంటలకు 5 శాతం ప్రీమియం చెల్లిస్తే ఏదైనా నష్టం వచ్చినప్పుడు పరిహారం అందనుంది. కాగా ఈ పథకం అమలు చేయాలంటే తక్షణమే పథకాన్ని అమలు చేసే కంపెనీలను టెండర్ల ద్వారా ఆహ్వానించాలి. దీనికి నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంటుంది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఇప్పుడు టెండర్ నోటిఫికేషన్ ఇవ్వాలంటే ఎన్నికల కమిషన్ పర్మిషన్ తప్పనిసరి. ఒకవేళ ఈసీ అనుమతి ఇవ్వకుంటే ఈ పథకం వచ్చే సీజన్ నుంచి అమలు అయ్యే అవకాశాలు తక్కువగానే ఉన్నాయని అంటున్నారు

# నౌక ఢీకొని కుప్పకూలిన బ్రిడ్జ్.. 20 మంది గల్లంతు




**హైదరాబాద్:**

అమెరికాలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. నౌక ఢీకొనడం)తో బాల్టిమోర్ నగరంలో బ్రిడ్జ్ కూలిపోయింది. 'నౌక ఢీకొనడంతో ఫ్రాన్సిస్ స్కాట్ కీ బ్రిడ్జ్ కూలిపోయింది' అని మేరీలాండ్ ట్రాన్స్‌పోర్టేషన్ అథారిటీ ఎక్స్ (ట్విటర్)లో తెలిపింది. దీంతో పటాప్‌స్కో నది మీదుగా రాకపోకలు సాధ్యం కాదని డ్రైవర్లకు సూచించింది. ఈ ప్రమాదంలో వంతెనపై ఉన్న పలు వాహనాలు నదిలో పడిపోయినట్టు తెలుస్తోంది. దాదాపు 20 మంది గల్లంతయ్యారని సమాచారం. స్థానిక కాలమానం ప్రకారం.. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత భారీస్థాయి కంటైనర్ షిప్ ఈ వంతెనను ఢీకొట్టింది. దీంతో అది పేకమేడలా కూలిపోయిన దృశ్యాలు వైరల్‌గా మారాయి. ఆ సమయంలో వారధి(%ఖూ దీతీఱస్త్రవ%) మీద ఉన్న పదుల సంఖ్యలో కార్లు నదిలో పడిపోయినట్టు సమాచారం. చైనాలో గత నెల ఇదే తరహా ఘటన జరిగింది. గ్వాంగ్జూ నగరంలోని పెరల్ నదిపై ఉన్న లిజింగ్షా వంతెనను ఓ నౌక బలంగా ఢీకొంది.

## పదవ తరగతి క్లాస్మేట్ మిత్రుడికి ఆర్థికసాయం



ప్రజా గొంతుక /కేసముద్రం/ మార్చి /26

కేసముద్రం మండలం ధన్నసరి గ్రామానికి చెందిన కొండా నాగయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నాగయ్య ఆరోగ్య పరిస్థితిపై కేసముద్రం స్టేషన్ జడ్పీపిఎస్ఎస్ 2002-03 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులైన నాగయ్య మిత్రులు స్పందించారు. ఈ మేరకు కొంత మంది క్లాస్మేట్స్ మిత్రుల దగ్గర సేకరించిన డబ్బులను మంగళవారం నాడు వైద్య ఖర్చుల నిమిత్తం బాల్య మిత్రుడికి రూ.20 వేయిలను అందజేసి మనో ధైర్యం కల్పిస్తూ గుండే ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నద్దునూరి అశోక్ స్టాలిన్, మిట్టగడుపుల మహేందర్, చిట్ల సంపత్, భూక్య వాల్య, కొడారి నాగేంద్ర బాబు, భూక్య బాలు, కడారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి కుటుంబాలకు అండగా సమ్మి గౌడ్ ఫౌండేషన్



ప్రజా గొంతుక /కేసముద్రం/ మార్చి /26

రంగోజు రుక్కమ్మ కుటుంబాన్ని పరామర్శించిన

సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్

50 కేజీల బియ్యం, నెలసరి నిత్యావసర సరుకులు అందజేత

కేసముద్రం విలేజ్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రాంగోజు ఉపేంద్ర అత్త రంగోజు రుక్కమ్మ ఇటీవల అకాల మరణం చెందగా ఆమెకు సౌందర్య సరస్వతి వెంకటలక్ష్మి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రుక్కమ్మ కుమారుడు కూడా గతంలోనే మరణించడంతో ఇంటికి పెద్ద దిక్కు కోల్పోయారు. ఉండడానికి ఇల్లు కూడా లేని వారి యొక్క పరిస్థితులను గ్రామంలోని గ్రామ పెద్దల బాలకృష్ణ రెడ్డి తమ్ముడు ద్వారా విషయం తెలుసుకున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపి 50 కేజీల బియ్యం నెలసరికి సరిపడా నిత్యవసర వస్తువులను అందజేసారు.ఈ కార్యక్రమంలో దామర కొండ ప్రవీణ్,ఎర్రం శెట్టి అశోక్,వీరేందర్,రాజా కొండేటి కళాధర్, గ్రామస్తు లు కత్తెరసాల శ్రీను, కీర్తి సురేందర్,చిట్ల సంపత్, మాసాడి శ్రీను,చిట్ల రవి, బైరు వెంకన్న,కాటం రాంరెడ్డి,కనుకుల రాంబాబు,ఎన్న మాల మహేందర్, కొలిపాక వెంకన్న,తోట వెంకన్న,తుంపిల్ల వెంకన్న, అజ్మీర రమేష్, బోళ్ల కట్టయ్య ,కొల్లూరి స్వామి, లావుడ్య వెంకన్న,గూబ రాజు, ఉల్లి వెంకటేశ్వర్లు, పోలేపల్లి వెంకన్న సొసైకాండ్ల సుభాష్ రెడ్డి, వంగాల కిషన్ రెడ్డి, పెండ్యాల లక్ష్మణ్, గుండు లక్ష్మీనారాయణ, ఉట్కూరి రాజు,నార బోయిన సోమయ్య,పెదబోయిన ఎల్లయ్య, షేక్ బూబమ్మ, షేక్ యాకూబి,ఎస్ కే. బాబు, కీర్తి సమ్మయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీ క్యాంపుకు ఎంపికైన విద్యార్థిని



ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం

నల్గొండ జిల్లా, అనుముల మండలం, హాలియా మున్సిపాలిటీలో వి యస్ ఆర్ పాఠశాలకు చెందిన,యం డి అఫ్షా జాతీయస్థాయి పోటీ క్యాంపుకు ఎంపికైనట్టు, వి యస్ ఆర్ పాఠశాల కస్పాండెంట్ శివర్ల వెంకటయ్య తెలియజేశారు. మార్చి 31 తేదీ నుండి ఏప్రిల్ 3 వ తేదీ వరకు జాతీయస్థాయి పోటీలలో, మన తెలంగాణ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలియజేశారు.విద్యార్థులు చదువుతోపాటు, క్రీడారంగంలో కూడా మా పాఠశాలకు,మంచి పేరు తీసుకురావాలని,వారు తెలియజేశారు. జాతీయ స్థాయి క్రీడకు ఎన్నికైన, విద్యార్థిని ని పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించి,శుభాకాంక్షలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు.

## పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా లైసెన్సు కలిగిన తుపాకులు సరెండర్ చేయాలి పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,

ప్రజా గొంతుక న్యూస్



మంచిర్యాల జిల్లా.రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని లైసెన్సు కలిగిన తుపాకులను వెంటనే సరెండర్ చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఆదేశాలు జారీచేశారు. పార్లమెంట్ ఎన్నికకు షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో పోలీసుశాఖ ఈ మేరకు చర్యలు చేపట్టింది. ఆయుధాల చట్టం 1959 సెక్షన్ 21 ప్రకారం.. కమిషనరేట్ పరిధిలో నివసిస్తూ, లైసెన్సు తుపాకులు కలిగి ఉన్నవారంతా సమీపంలోని పోలీసుస్టేషన్‌లో డిపాజిట్ చేయాలి. ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా, ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సందర్భంగా ముందస్తుగా ఆయుధాలు డిపాజిట్ చేయాలి. అలా చేయని వారిపై కేసులు పెట్టేందుకు వెనకాడమని ఈరోజు విడుదల చేసిన ఒక ప్రకటనలో సీపీ తెలిపారు. డిపాజిట్ చేసిన ఆయుధాలను ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి తేదీ: 07-06-2024 రోజున తీసుకోవచ్చని సూచించారు. ఈ విషయంలో జాతీయ బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే భద్రతా సిబ్బంది, గార్డు డ్యూటీలో ఉన్నవారికి మినహాయింపు ఉంటుందని తెలిపారు.

# దేవరకొండ మున్సిపాలిటీ వార్డులలో నీటి సమస్యలు పరిష్కరించాలి...

ప్రజా గొంతుక మార్చి 26 దేవరకొండ ప్రతినిధి సిరిందాసు వెంకటేశ్వర్లు జిల్లా నల్లగొండ

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్...

దేవరకొండ పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం కొంతమంది సభ్యులు వివిధ వార్డులలో ఉన్నటువంటి నీటి సమస్యలు బీసీ సంక్షేమ సంఘం దృష్టికి రాగా బీసీ సంక్షేమ సంఘం ఒక నిర్ణయాన్ని తీసుకుంది. మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని వార్డులలో మున్సిపాలిటీ సరఫరా చేసే నీటి సరఫరా ఐదు రోజులు ఒకసారి, వారానికి ఒకసారి రావడం వలన ఇంటిలో ఉన్నటువంటి బోర్లు ఎండాకాలం రావడం వల్ల బోర్లలో నీళ్ళు లేకుండా కనీస అవసరాలు వాడుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే ఇట్టి విషయాన్ని మున్సిపల్ కమిషనర్ గ్రహించి నివేదిక తెప్పించుకొని ఏ వార్డులలో రోజువారి నీటి సరఫరా సక్రమంగా లేక ఆగిపోయిందా వాటిని వెంటనే గుర్తించి నీటిని సరఫరా చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. లేనియెడల మున్సిపల్ కార్యాలయం ముందు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చోల్లేటి



భాస్కరాచారి, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు రాచమల్ల నాగయ్య ముదిరాజ్,

యాదవ సంఘం నాయకులు గెలమోని యాదయ్య,బీసీ సంఘం పట్టణం ప్రధాన కార్యదర్శి పున్న శ్రీనివాస్,ఆర్యవైశ్య సంఘం వాణిజ్య సెల్ జిల్లా నాయకులు ఆలంపల్లి శ్రీనివాసులు,బీసీ మైనార్టీ సంఘం అధ్యక్షులుఎండి అబ్దుల్ కలాం, కోప్పెర శ్రీను పాల్గొన్నారు.

# మాయమాటలతో వస్తున్నారు వలసవాదుల జిమ్మిక్కులు నమ్మవద్దు







కారు గుర్తును గెలిపించుకుందాం తెలంగాణ గళం వినిపిద్దాం

పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

మంచిర్యాల: ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి వలస నాయకులు, వీకెండ్ వీరులు వస్తున్నారని వారు వచ్చేది ప్రజలకు సేవ చేయడానికి కాదని, వారి ఆస్తుల కోసం, పరిశ్రమల రక్షణ కోసం మాత్రమే వస్తున్నారని, సామాన్య ప్రజలు వారిని కలిసే పరిస్థితే లేదని మాజీ మంత్రి, పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. ఆయన మంగళవారం మంచిర్యాలలో మార్నింగ్ వాకర్స్ కలిసి మాట్లాడారు. నేను సాదాసీదా మనిషినని, ప్రజల మధ్యలో ఉంటానని, పిలిస్తే పలుకుతానని ప్రజల కోసం పనిచేసే నాయకున్నని తెలిపారు. 26 సంవత్సరాలు సింగరేణి కార్మికుడిగా, సింగరేణి నాయకుడిగా పనిచేశానని.. ఇక్కడ ఉన్నటువంటి ప్రజల కష్టాలు, ఇబ్బందులు పూర్తిగా తెలుసని అన్నారు. తాను తప్పించుకుని తిరిగే నాయకుడిని కాదని, ఒళ్ళు వంచే నాయకున్నని మరోసారి ప్రజలకు గుర్తుచేశారు.

30 సంవత్సరాలు రాజకీయాల్లో ఎలాంటి మచ్చలేకుండా ఉన్నా వ్యక్తినాని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ డ్రామా కంపెనీ అని ఈశ్వర్ దుయ్యబట్టారు. ఆరు గ్యారెంటీల విషయంలో డ్రామాలకు తెరలేపుతారని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలియజేసారు. తాము చెద్దామనుకున్నామని, ఎన్నికల కోడ్ వచ్చిందని నాటకాలు చేస్తారని దుయ్యబట్టారు. మళ్లీ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులకు ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు. ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు బి ఆర్ ఎస్ నాయకులు నడిపెల్లి విజిత్ రావు,గాదె సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాంబశివుడి వర్ధంతి



యాదాద్రి భువనగిరి మార్చ్ 26 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

మాజీ మావోయిస్టు టిఆర్ఎస్ పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు. దివంగత కొనపురి సాంబశివుడు అలియాస్ ఐలన్న 13వ వర్ధంతిని మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు సాంబశివుడి అభిమానులు తరలివచ్చి ఆయన స్తూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ నాయకులు కొమురెల్లి సంజీవరెడ్డి గుండెబోయిన అయోధ్య యాదవ్ సాంబశివుడు కూతురు స్వర్ణలత తుమ్మల వెంకట్ రెడ్డి . పడమటి దామోదర్ రెడ్డి.దేగల పాండు మాద శంకర్ పడమటి మమతా నరేందర్ రెడ్డి. నారి మల్లేష్. నారీ నరసింహ కొనపురి శ్రీశైలం.. పంజాల రమేష్ మంటి లింగయ్య మంటి.రమేష్ బొడిగె సుదర్శన్. నరసింహ రాజు బిక్షపతి నరేష్ తదితరులు పాల్గొన్నారు

## హోలీ సంబరాల్లో స్టెప్పులేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

హోలీ సందర్భంగా కొత్తగూడెం లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన హోలీ సంబరాల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పోలీసులతో కలిసి స్టెప్పులేస్తూ రైన్ డాన్స్ చేశారు. చికుబుకు చికుబుకు చికుబుకు రైలే అన్న పాటకు క్లాస్ స్టెప్పులేసి అదరగొడుతూ జిల్లా పోలీసులలో ఉత్సాహాన్ని నింపాడు. డ్యూటీ విషయంలో చాలా స్ట్రిక్ట్ గా ఉండే ఎస్పీ గతంలో ఒక కేసు విషయంలో జిల్లా ప్రజల్లో హీరో గా నిలవగా తాజాగా పోలీసులతో కలిసి స్టెప్పులేసి వారి ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచాడు.

## బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ 13వ వర్ధంతి వేడుకలు:



ప్రజా గొంతుక మార్చి 26 దేవరకొండ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు జిల్లా నల్గొండ

తెలంగాణ గౌడ గీత సంఘాల సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ దేవరకొండ మండలం తాటి కోల్ గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ గౌడ గీతా సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో 13 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ గీతా సంఘాల సమన్వయ కమిటీ ఆయన విగ్రహానికి పూలమాలవేసి సత్కరించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ గీతా సంఘాల సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆయన మాట్లాడుతూ... కమ్యూనిస్టు వాదిగా, స్వాతంత్ర సమరయోధులు, ఎంపీగా గీతా పని వారి సంఘాన్ని ఏర్పాటు చేసి గల్లీ నుంచి ఢిల్లీ వరకు గౌడన్నల యొక్క కల్లు వృత్తిదారుల సమస్యలపై పోరాటం చేసి సమస్యలను సాధించినటువంటి గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని బహుజనలు అందరూ ఏకమై ఉద్యమించి తమ సమస్యలు సాధించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చలమల విజయ గౌడ్, పల్చ కాటన్ గౌడ్ ,జూలూరి రేణు గౌడ్, పల్చ లాలయ్య గౌడ్, పల్చ వీరయ్య గౌడ్, జూలూరు ఆంజనేయులు గౌడ్, కుంభం బాలచందర్ గౌడ్, పల్చ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో మార్నింగ్ వాకర్సుతో ప్రచారంలో పాల్గొన్న పెద్దపల్లి బీ ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా మంగళవారం.బీ ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచిర్యాల మున్సిపాలిటీ వార్డు నెంబర్ 6 లో భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలోని వాకర్స్ బాయ్స్ హై స్కూల్ మైదానంలోని వాకర్స్ ని, మార్కెట్ ముక్కారం చౌరస్తాలోని లేబర్ వర్కర్స్ ని, మరియు ఓవర్ బ్రిడ్జి దగ్గర లేబర్ వర్కర్స్ ని కలిసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కొప్పుల భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు ప్రచారంలో మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ మంచిర్యాల మున్సిపాలిటీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాళం వేసి ఉన్న ఇండ్లే వీరి టార్గెట్





**మరిచామో ఇక అంతే..!**
**పోలీసుల అదుపులో చీకటి దోపిడీ దొంగలు.**
**భారీగా పట్టుబడిన బంగారు నగలు.**
**రిమాండ్ కు తరలింపు.**
**చేదించిన షాద్ నగర్ పోలీసులు,శంషాబాద్ పోలీసులు.**
**వివరాలు వెల్లడించిన శంషాబాద్ డిసిపీ.**

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

రాత్రి పూట తాళం వేసి ఉన్న ఇండ్లే టార్గెట్‌గా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్ రాష్ట్ర నిందితులను మన షాద్ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు.కేసుకు సంబందించిన పూర్తి వివరాలను శంషాబాద్ డిసిపీ మీడియా ద్వారా వెల్లడించారు.షాద్ నగర్ పట్టణానికి చెందిన చెంది రామ్ రెడ్డి ఈనెల ఒకటిన తన కుటుంబంతో కలిసి వెళ్లడం జరిగింది.మళ్లీ తిరిగి రాగా ఇంట్లో మెయిన్ డోర్ తీసి చూడగా, లాకర్ పగలగొట్టి ఉండడం చూసి ఆశ్చర్యపోయారు.అందులో ఉన్నసుమారు రెండు లక్షల పదివేల రూపాయలు దొంగిలించినట్లుగా అనుమానించి వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు సిసిఎస్ శంషాబాద్ వారు సీసీ ఫుటేజీ పరిశీలించగా,రాజేష్ శంకర్ పవర్,పవన్ మచ్చింద్ర లు దొంగిలించినట్లుగా తేలింది..నిందితున్ని విచారించగా అతనితో పాటు మరో నలుగురు ఉన్నట్టుగా దర్యాప్తులో తేలింది...విచారణలో ఆసక్తి కరమైన విషయాలు...ఎలికట్ట,దూసకల్,బుజ్జిగూడ ప్రాంతాలలో పాటు వేరు వేరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీలకు పాల్పడినట్లు వెల్లడించారు.వీరిపై షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో 05,కేసులు,మహేశ్వరంలో 2,పాడి షరీఫ్ -02, ఆమనగల్ -04, కేశంపేట -01,కొత్తూరు-01,నందిగామ-01,కడ్తాల్ -01, శంషాబాద్-03, కందుకూరు -02, మొత్తం 23 కేసులలో దొంగతనాలు చేసినట్లుగా విచారణలో వెల్లడించారు. ఎన్నికల వద్ద నుంచి సుమారు పై తులాల బంగారం, మిగతా పోలీస్ స్టేషన్ పరిధిలో నుండి సుమారు 20 తులాల బంగారంను స్వాధీన పరుచుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని తెలిపారు.

**పలువురు సిబ్బందికి రివార్డులు అందజేసిన డిసిపీ.!**

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి దిశా నిర్దేశంతో డిసిపి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మహారాష్ట్ర ముఠాను పట్టుకోవడంలో పోలీస్ శాఖలోని పలు విభాగాలకు చెందిన వారు మంచి పురోగతి సాధించారని డిసిపి నారాయణరెడ్డి మీడియాకు తెలిపారు. అడిషనల్ డిసిపి రామ్ కుమార్, సైబరాబాద్ క్రైమ్ డిసిపి నరసింహ, అడిషనల్ డీసీపీ నర్సింహారెడ్డి, సిసిఎస్ ఏసిపి శశాంక్ రెడ్డి అదేవిధంగా షాద్ నగర్ ఏసిపి రంగస్వామి పర్యవేక్షణలో పట్టణ సీఐ ప్రతాప్ లింగం, సిసిఎస్ శంషాబాద్ సిఐ పవన్, సిఐ అవినాష్, డిఐ రామ్ రెడ్డి, సిసిఎస్ సిబ్బంది ఏఎస్ఐ సత్యనారాయణ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ దశరథ్, మహేందర్ కుమార్ ఆధ్వర్యంలో కేసును చేదించడం జరిగిందని విచారణ అధికారిగా డిఐ రాంరెడ్డి వ్యవహరించారని అదేవిధంగా కేసులో మోహన్, యాదగిరి, జాకీర్, రాజు, రఫీ తదితరులు కీలకపాత్ర పోషించారని వారికి డిసిపి నారాయణరెడ్డి చేతుల మీదుగా రివార్డులు అందజేశారు.

### పురాతన సంగమేశ్వర దేవాలయం

# గుడిని కూల్చిన వారిపై కేసు నమోదు చెయ్యాలి





**బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకులు, డిమాండ్**
**శంషాబాద్ మున్సిపాలిటీ బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుడు జితేందర్**
ప్రజా గొంతుక:రంగారెడ్డి జిల్లా బ్యూరో

ఎంతో పురాతనమైన సంగమేశ్వర దేవాలయాన్ని కూల్చిన్న దుండగులపై ఎండోమెంట్ అధికారులు స్పందించకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదాయం ఉన్నచోట గద్దల వాలిపోయే ఎండోమెంట్ అధికారులు ఆదాయం లేని వాటిపై ఎండోమెంట్ అధికారులు చిన్నచూపు చూడడంపై శంషాబాద్ బిజెపి మున్సిపాలిటీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో పురాతనమైన దేవాలయం కూల్చి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు దుండగులపై ఎందుకు చర్యలు తీసుకోలేదు అని ప్రశ్నిస్తున్నారు .అదే ఇతర మతస్తుల దేవాలయాలను కూల్చితే ఇలానే ప్రవర్తిస్తారు అంటూ ప్రశ్నిస్తున్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ కేంద్రం రాళ్లగూడ గ్రామం 14వ వార్డుకు చెందిన బాలాజీ నగర్ కాలనీకి ఆనుకొని సహజ సిద్ధంగా ఉన్న రాళ్లపై హెచ్ఎండి భూమిలో సర్వేనెంబర్ 626/1లో ఈ యొక్క దేవాలయం దాదాపు 50 సంవత్సరాల క్రితం %ఆ%కొండలపైన వెలసింది . రాల్లగూడ గ్రామస్తులకు ఈ దేవాలయం ప్రధాన దేవాలయం ఉండేది .ఎంతో పురాతన మైన దేవాలయం పైన రియల్టర్ వ్యాపారుల కన్ను పడింది .దీంతో వచ్చిన ఆలోచన స్థానికంగా ఉన్న రాజకీయ నాయకుల తో పాటు స్థానికంగా ఉన్న కొందరి పెద్ద మనుషులకు ఆశ చూపి రాత్రికి రాత్రి కూల్చేశారు. విషయం బయటికి పొక్కడంతో స్థానికుల నుండి వ్యతిరేకత రాకుండా ప్రక్కనే కొంత స్థలాల్లో చిన్న గుడి నిర్మించారు. విషయం తెలుసుకున్న స్థానిక బిజెపి ,ఆర్ఎస్ఎస్ నాయకులు పలుమార్లు ఆందోళన చేసిన ఇప్పటివరకు ఎండోమెంట్ అధికారులు పట్టించుకోకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దుండగులపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తుంది.

శంషాబాద్ మున్సిపాలిటీ బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుడు జితేందర్ మాట్లాడుతూ కొందరు బడా వ్యాపారవేత్తలు గుడి స్థలాన్ని ఆక్రమించడానికి రాత్రికి రాత్రి కూల్చిన వేసిన సంఘటన తెలియగానే వెంటనే సంఘటన స్థలం చేరుకొని ఎండోమెంట్ అధికారికి, స్థానిక పోలీసులకు సైతం ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర ఆగ్రహం కలిగిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి దుండగులపై చర్యలు తీసుకోవాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. శంషాబాద్ మున్సిపాలిటీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు మాదిరెడ్డి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో అప్పటి పెద్ద మనుషులు స్థానికంగా సొంత ఖర్చులతో దేవాలయం అభివృద్ధి చేస్తే గుడి ఆదాయం మొదలైన తర్వాత గద్దల వాలిపోయే ఎండోమెంట్ అధికారులు ఇలా హిందూ దేవాలయం కూల్చితే మాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. దేవాలయం నుంచి వచ్చి నా ఆదాయం జీతాలు రూపంలో తీసుకోవడం తప్ప దేవాలయం కాపాడాలని ఆలోచన ఏ కోషణ లేదు .ఇప్పటికైనా దుండగులపై చర్య తీసుకోకుంటే త్వరలోనే కార్యాచరణ మొదలు పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ , రాజిరెడ్డి,అశోక్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సహాయం



**-మానవత దృక్పథం**
**చాటుకున్న గోపాల్ నగర్ ప్రజలు**
గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన వేముల భాస్కర్ అంత్యక్రియలకు మానవత దృక్పథంతో గోపాల్ నగర్ గ్రామ నాయకులు, ప్రజలు తమకు తోచినంత సహాయం గా 18100/- రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు. అందరూ కలిసికట్టుగా సహాయం అందించి ఆసరాగా నిలిచారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి సహాయం అందించి మానవత దృక్పథం చాటుకున్నారు.ఈ సందర్భంగా గణపురం నగేష్, వల్లాల సత్యనారాయణ,సిరిపాటి రామదాస్, వద్ది ఎల్లయ్య, మంగళపల్లి కృష్ణమూర్తి ,నీల జంపయ్య, గుండ కేశవులు, బాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభిస్తాం

**- సి.ఎం.ఆర్. లక్ష్యాలను సాధిస్తాం**
**- త్రాగునీటి కొరత రాకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటాం**
**-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**
ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:






మండలానికి ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయం లో హైదరాబాద్ నుండి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శ్రీమతి శాంతి కుమారి ఉన్నతాధికారులు తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, సి.ఎం.ఆర్.రైస్ లక్ష్యాలు, వేసవిలో త్రాగునీరు ప్రణాళిక వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ లు సంబంధిత శాఖల అధికారులతో సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నిర్దేశించిన సి.ఎం.ఆర్.లక్ష్యాలను సాధిస్తామన్నారు.జిల్లాలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా తో 200 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించామని,ముందుగా మండలానికి ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ,ధాన్యం రాకను పరిగణనలోకి తీసుకుని అవసరాలకు తగినట్లుగా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని,సెంటర్ నిర్వాహకులకు శిక్షణ ఇస్తామన్నారు.ధాన్యం కొనుగోలుకు కేంద్రాలలో సామాగ్రి కొరత లేదన్నారు.త్రాగునీటి కొరత రాకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించామని,బోర్లు,హాండ్ పంప్స్ మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు పింకేశ్ కుమార్,రోహిత్ సింగ్,డి.ఆర్.డి.ఓ.మొగులప్ప, జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి,సివిల్ సప్లయ్స్ జిల్లా మేనేజర్ ప్రసాద్,జిల్లా పంచాయతీ అధికారి రంగా చారి,జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మందిపాల్ గ్రామ సమీపంలో నిప్పు అంటూకున్న జెసిబి

మాగనూరు మండలం న్యూస్:- 26/03/2024ప్రజా గొంతుక:-



మాగనూరు మండలం వర్కూర్ ఉప్పరి సంజు జెసిబి ఉదయం 8:00 గంటలకు మందిపల్ గ్రామ సమీపంలో ఈరోజు వర్కూర్ నుంచి మంధిపల్ కు పనీ కొరకు బయలుదేరిన జెసిబి వెళ్తూ ఉండంగా దారి మధ్యలో నిప్పు అంటుకుంది. పక్కన ఉన్న స్థానికులు ఆ సంఘటన స్థలానికి చేరుకుని అందరూ నిపు ఆర్పడానికి ఎంతో ప్రయత్నించారు 70% పూర్తిగా కాలిపోవడం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## 20 ఏళ్లు దివాకర్ రావు ఎమ్మెల్యేగా పదవి అనుభవించి మంచిర్యాలకు చేసింది శూన్యం





**వంద రోజుల్లో కోట్లు నిధులు తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ది**
**మంచిర్యాల పట్టణ కాంగ్రెస్ నాయకులు తూముల నరేష్ పూదరి తిరుపతి**
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల

మంగళవారం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.బీఆరెస్ ఎమ్మెల్యే గా పని చేసిన నడిపెల్లి దివాకర్ రావు వైఫల్యాలు, కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సేవలు కాంగ్రెస్ పార్టీ విజయానికి కారణభూతమయ్యాయని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి,పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్ అన్నారు. . దివాకర్ రావు 20 యేండ్లు ఏమ్మెల్యే పదవి అనుభవించి ప్రజలకు చేసిన సేవలు శూన్యమని విమర్శించారు. స్వార్ధం తప్ప ప్రజాపలనపై దివాకర్ రావు కు ఎప్పుడు ప్రేమ లేదని ధ్వజమెత్తారు. అభివృద్ధి, సంక్షేమంను విస్మరించడం వల్లనే ప్రజలు చిత్తుగా ఓడించారని గుర్తు చేశారు. ప్రజల కు ప్రేమ పాత్రుడైన ప్రేమ్ సాగర్ రావును ఎమ్మెల్యే గా ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన వందరోజుల్లోనే నియోజవర్గంకు కోట్లకు పైగా నిధులు తీసుకువచ్చిన ఘనత ప్రేమ్ సాగర్ రావుకు దక్కిందన్నారు. కార్మిక, కర్షక, శ్రామిక సమస్యలనుపరిష్కరించడానికి.కృషి చేస్తున్నారన్నారు. ప్రేమ్ సాగర్ రావు సారథ్యంలోనే అభివృద్ధి సాధ్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్లు.తదితరులు పాల్గొన్నారు.

## బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రియదర్శిని మేడి

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 26 ప్రజా గొంతుక ప్రతినిధి



బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రియదర్శిని మేడి ని మంగళవారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో బెహెన్ జీ కుమారి మాయావతి ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ నియమించారు. తెలంగాణ చీఫ్ గా ఉన్న ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీనామా నేపథ్యంలో పార్టీ పట్ల విధేయత కలిగిన వారికి, రాజీ పడని వారికి అవకాశమిస్తే బహుజన వాదం గెలుస్తుందన్న ఆలోచనతోనే ఈ నియామకం జరిగినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని మేడి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి నకిరేకల్ నియోజకవర్గంలో గడపగడపకు ఏనుగు గుర్తును ప్రజల గుండెల్లోకి తీసుకెళ్లామన్నారు.బహుజనుల కోసం కొట్లాడే ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ అన్నారు. బహుజనులంతా ఏకతాటిపై వచ్చి అన్ని రంగాల్లో తమ వాటా సాధించుకోవాలన్నారు. తనకు రాష్ట్ర కమిటీ లో చోటు కల్పించిన నేషనల్ కో ఆర్డినేటర్ రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతం , రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ మరియు నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మల్లికార్జున్ ఖర్గే నీ మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ



ప్రజా గొంతుక న్యూస్

మంచిర్యాల జిల్లా మంగళవారం ఢిల్లీలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్జ.ని చెన్నూరు బెల్లంపల్లి ఎమ్మెల్యేలు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి టికెట్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసినారు పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థిగా వంశీకృష్ణను భారీ మెజార్టీతో.గెలిపించుకొని వస్తామని మల్లికార్జున కార్గే.కు వివేక్ వినోద్ లు తెలియజేసినారు

## పార్లమెంట్ ఎన్నికల సిబ్బంది మొదటి ర్యాన్డమైజేషన్ ప్రక్రియ



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కు సిబ్బంది ఎంపిక ప్రక్రియ ర్యాండమైజేషన్ ను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మంగళవారం చేపట్టారు.కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ లతో కలిసి పి.ఓ.లు,ఏ.పి.ఓ. లు,ఇతర పోలింగ్ అధికారులను పోలింగ్ కేంద్రాలకు తగినట్లుగా గుర్తిస్తూ అదనంగా రిజర్వ్ లో సిబ్బంది కేటాయింపులు చేపట్టారు.ఈ ప్రక్రియలో మొత్తం 2945 సిబ్బందిని తీసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్,సి.పి.ఓ.ఇస్మాయిల్, డి.ఐ.ఓ.ఎన్.ఐ.సి. జాయింట్ డైరెక్టర్ రాంప్రసాద్,ఈ.డి.ఎం. దుర్గారావు,ఏ.ఓ.రవీందర్, ఎన్నికల సెక్షన్ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర స్థాయి ఉద్యోగాల కోసం టిఎస్ఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్ లో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

గ్రూప్-1,2,3,4 ఎస్ఎస్,ఎస్.సి, ఆర్ఆర్.బి,ఎస్.ఐ,కానిస్టేబుల్ తదితర రాష్ట్ర కేంద్ర స్థాయి ఉద్యోగాల కోసంటిఎస్ఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్ లో ఫౌండేషన్ కోర్సు ద్వారా మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిణి దయానంద రాణి తెలిపారు.ఈనెల 28 న వరకు స్థానిక టీఎస్ ఎస్సి స్టడీ సర్కిల్ లో

స్పాట్ అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందన్నారు.అభ్యర్థులకు డిగ్రీలో వచ్చిన మార్కులు మెరిట్ ఆధారంగా సీట్లుకేటాయించడం జరుగుతుందన్నారు.ఎంపికైన అభ్యర్థులకు రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 9848503644,7093597488 లలో సంప్రదించాలన్నారు.డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు తమకుల,ఆదాయం,పదో తరగతి,డిగ్రీ, ఆధార్ కార్డు,పాస్ ఫోర్ట్ సైజ్ ఫోటోలతో స్పాట్ అడ్మిషన్లకు రావాలన్నారు.

## ఉపాధ్యాయురాలు నీలవేణి స్వచ్ఛంద పదవీ విరమణ...



రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో సన్మాన కార్యక్రమం.
ఉపాధ్యాయురాలు నీలవేణి దంపతులను ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు,విద్యార్థులు

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

ఫరూఖ్ నగర్ మండలం రాయికల్ జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్, తెలుగు ఉపాధ్యాయురాలు నీలవేణి మంగళవారం స్వచ్ఛంద పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు నీలవేణి మేడం అందించిన సేవలను కొనియాడారు. పాఠశాలలో మేడం అందించిన సేవలు, వారితో ఉన్న అనుబంధాన్ని ఆత్మీయతను తలుచుకొని అందరు భావోద్వేగానికి లోనయ్యారు. వృత్తి ధర్మాన్ని నిబద్ధతతో, అంకితభావంతో అందరిలో స్ఫూర్తిని నింపిన ఉత్తమ ఉపాధ్యాయురాలు నీలవేణి మేడం అని వారు పేర్కొన్నారు. ఆమె శేష జీవితం దైవచింతనతో, ఆధ్యాత్మిక సాధన తో ఆనందమయంగా కొనసాగాలని హృదయపూర్వకంగా కోరుకుంటూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయమ్మ, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయురాలు నీలవేణికి వీడ్కోలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య రాముని ప్రసాదం



మాజీ సర్పంచ్ సౌమ్య రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్

కులకచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ సౌమ్య వెంకట్ రాంరెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇంటింటికి అయోధ్య రాముని ప్రసాదం,అదేవిధంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి బ్యాగులు మరియు క్యాలెండర్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థిగా బరిలో దిగడం జరుగుతుందని అన్నారు.మాధవరెడ్డి ఫౌండేషన్ తరుపున నిరుపేద విద్యార్థులకు అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందించారు. కాబట్టి లోక్ సభ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.ఇంటింటికి అయోధ్య రాముని ప్రసాదం పంచడం జరిగింది.అదేవిధంగా అయోధ్య రామ మందిరాన్ని నిర్మించిన బిజెపి పార్టీని ఎన్నికలలో బలపరచాలని అన్నారు.గత పాలకులు మన చేవెళ్ల నియోజకవర్గనీకి ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చలేదని హెద్దెవా చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కిసాన్ మండల అధ్యక్షులు నీరటి కర్ణయ్య, వార్డు సభ్యులు కాటన్ పల్లి మహిపాల్, గరుడ వాలంటరీ బైరం నరేష్,భోగం కృష్ణ,గుడిసె అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

ప్రజా గొంతుక న్యూస్/మేడ్చల్ మల్కాజ్గిరి/బ్యూరో చీఫ్ పెల్లి మెల్లి సురేష్..

మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం గెలుపే లక్ష్యంగా ఈ రోజు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం బహదూర్ పల్లి పరిధిలోని మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మరియు మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా జరగబోయే ఎంపీ ఎన్నికల్లో కూడా ప్రతిఒక్క నాయకుడు మరియు కార్యకర్త ఒక సైనికునిలా పని చేయాలనీ దిశానిర్దేశం చేసి మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు పట్నం మహేందర్ రెడ్డి, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , మాజీ డీసీసీ అధ్యక్షులు కేయం ప్రతాప్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, జ్యోత్స్న శివారెడ్డి, పున్నారెడ్డి , జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి , ఏ బ్లాక్, బి బ్లాక్ అధక్షులు మరియు డివిజన్



నాయకులు హాజరై దిశా నిర్దేశం చేయనున్నారు. కావున కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,యువజన కాంగ్రెస్ నాయకులు ,మహిళా నాయకులు , మైనారిటీ నాయకులు, %×చీఖజ% నాయకులు, %చీూఖ×% నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవమతం చేయగలరని కోరుతున్నాము.

## చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం





ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్ అధ్యక్షతన రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ
బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యేసబితా ఇంద్రారెడ్డి
చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించుదాం

ప్రజా గొంతుక:రంగారెడ్డి జిల్లా బ్యూరో

చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక ప్రక్రియలో భాగంగా ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్ అధ్యక్షతన రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ,చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎమ్మెల్సీలు సురభి వాణీ దేవి, యెగ్గే మల్లేశం దయనంద్ గుప్తా, చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు..

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్,బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గణేష్ గుప్తా శంషాబాద్ మున్సిపల్ చెర్ పర్సన్ కోలన్ సుష్మ రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ వైస్ చెర్మన్ బండి గోపాల్ యాదవ్ కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రజలతో మమేకం అయిన ఒక మంచి వ్యక్తి...జడ్పీ చైర్మన్ గా, ఎమ్మెల్సీగా ఈ ప్రాంతానికి సేవ చేశారని,బడుగు బలహీన వర్గాల గొంతుకగా జ్ఞానేశ్వర్ని వాణి పార్లమెంట్ లో వినిపించేలా చేద్దాం అన్నారు. 96 కులాల బీసీ ఐక్య వేదికను ఏర్పాటు చేసి అందరి ఐక్యతకు పాటు పడ్డారని కొనియాడారు.నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోతే ప్రస్తుత ఎంపీ కష్టకాలంలో పార్టీని వదిలి వెళ్లారని,నాడు ఈ ప్రాంత ప్రజలకు తెలియని రంజిత్ రెడ్డిని కేసీఆర్, చెప్పారని ఎంపీగా బీఆర్ఎస్ కారు గుర్తుతో గెలిచిన వారు ఇపుడు మనకు ప్రత్యర్థులుగా పోటీ చేస్తున్నారని వారికి ఈ ప్రాంత ప్రజలు ఓటుతో సమాధానం చెప్పటానికి సిద్ధంగా ఉన్నారన్నారు...

## మృతుల కుటుంబాలకు నివాళులర్పించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

### శోకసముద్రంలో నందు పల్లి గ్రామవాసులు

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//మార్చ్ 26 చిక్కిరి (శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలోని నందుపల్లి గ్రామంలో నిన్న హోలీ పండుగ అనంతరం చెరువులో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు ఇద్దరు యువకులలు మరణించడం జరిగింది అందులో ఒకరు నందుపల్లి గ్రామశాఖ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సంగం జగన్, కొమ్ము సురేందర్ మరణించిన వార్త తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు సబితాఇంద్రారెడ్డి నందుపల్లి గ్రామం చేరుకుని మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు హన్మంగళ్ల చెంద్రయ్య , మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్ ,పిఏసీఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ ,వైస్ చైర్మన్ డి వెంకటేశ్వర రెడ్డి ,మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు డి శ్రీనివాస్,ఎంపిటిసిలు రాంరెడ్డి ,రమేష్ ,రవీందర్ ,మాజీ సర్పంచులు దేశపగ కిష్టయ్యగ ,బండారు లింగం గారు,మేగవత్ రాజు నాయక్ ,సిల్వారెడ్డి ,మోతిలాల్ ,పిఏసీఎస్ డైరెక్టర్ ప్రభాకర్ ,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కర్రె రాజు ,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## రిపోర్టర్ ను పరమార్శించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ వై..రాములును పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నీమ్స్ ఆసుపత్రిలో పరామర్శించారు.ఆపరేషనై అనారోగ్యంతో బాధపడుతున్న రిపోర్టార్ ను ఇప్పాయిపల్లి గ్రామానికి వెళ్లి మనోధైర్యం చెప్పి అన్ని విధాలుగా ఆదుకొని పరామర్శించడం జరిగింది.అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని నీకు ఎల్లప్పుడూ పార్టీ తరుపున అండగా ఉంటామని అధైర్య పడవద్దని రాములుకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పీరంపల్లి రాజు, టిఆర్ఎస్ పార్టీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి గుండుమల్ల పెద్ద నర్సింహులు,ఎంపీటీసీ మాలే రఘు పద్మ, మాజీ ఎంపీటీసీ గుండుమల్ల ఆనంద్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ గ్రామం అధ్యక్షులు పసుల మల్లయ్య, వాడేలా బాలచంద్రి, ఏంకంటి బాలయ్య ఎర్రం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



### పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలు

## కాదని ఇతరులకు మండల అధ్యక్ష పదవి ఇవ్వడం సరి కాదు ప్రభు నాయక్

ప్రజా గొంతుక న్యూస్గండీడ్ మార్చ్ 26

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం

గండీడ్ మండలం బీజేపీ మండల అధ్యక్షులు పదవి పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలు కాదని పార్టీ కి వ్యతిరేకం చేసిన వాళ్ళ కు మండల సీనియర్ నాయకులు ఎవరికీ తెలియకుండా అధ్యక్షుడు పదవి ఇవ్వడం సారి కాదని మండల అధ్యక్షుడు ప్రభు నాయక్ మండల ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ అన్నారు, మంగళవారం నాడు బీజేపీ జిల్లా కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసారు, అనంతరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి నీ కలిసి, మండల అధ్యక్షులు ప్రకటించిన దానిని ఉపసంభరించుకోవాలని వినతి పత్రం అందచేశారు,ఒకవేళ మార్చాలంటే మండలంలో సమావేశం ఏర్పాటు చేసి బూత్ అధ్యక్షులు మండల పాడధికారులు సమక్షంలో నియమిచ్చాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బాలయ్య, మండల కార్యదర్శి బోయిని కృష్ణయ్య,నరేష్,గిరిజన మోర్చా మండల అధ్యక్షులు సంతోష్ నాయక్, కోశాధికారి తోక కృష్ణయ్య,బూత్ అధ్యక్షులు నర్సిములు, నాయకులు వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):
వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిఎస్. ఆంజనేయులు,పరిగి బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే లోక్ సభ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీ అభ్యర్థిని రంజిత్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. దొరల అహంకారాన్ని దింపి రాష్ట్ర ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆయంలోనే రాష్ట్ర ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలో లోక్ సభ అభ్యర్థులను గెలిపించుకొని రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా ప్రథమ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు



తదితరులు ఉన్నారు.

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శుల నియామకం



పెద్దవంగర మార్చ్ 26(ప్రజా గొంతుక )
పెద్దవంగర మండలం చిట్యాల గ్రామానికి చెందిన కొయ్యడి ముఖేష్ మరియు ఎల్బీ తండా గ్రామానికి చెందిన జాటోతు శంకర్ లను భారతీయ జనతా పార్టీ పెద్దవంగర మండలం ప్రధాన కార్యదర్శులుగా నియమించినట్లు పెద్దవంగర మండల అధ్యక్షులు ఉడత శ్యామ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే లోక్ సభ ఎన్నికల్లో మరియు స్థానిక ఎన్నికల్లో పార్టీ గ్రామ గ్రామంలో బలోపేతానికి కృషి చేస్తారని,పార్టీకి నిబద్ధతతో పని చేస్తామని,నరేంద్ర మోడీ అభివృద్ధి పథకాలను,సంక్షేమ పథకాలను ప్రతి గ్రామంలో విస్తృతంగా తెలియపరస్తామని సమన్వయంతో కలిసికట్టుగా పార్టీని ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి,బూత్ అధ్యక్షుడు పనికర యాకయ్య,ఈదురు యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి



-టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకుడు కొమ్మనబోయిన యాకయ్య
తొర్రూరు మార్చి 26 (ప్రజా గొంతుక )
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) మహబూబాబాద్ జిల్లా ద్వితీయ మహాసభను జయప్రదం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య అన్నారు. మంగళవారం స్థానిక డివిజన్ కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలం కార్మికుల హక్కుల ను పరిరక్షించడానికి అనునిత్యం కృషి చేస్తున్న సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. మార్చి 28 వ తేది గురువారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీలో జర్నలిస్ట్ బందగి స్వయం ఉల్లాఖన్ ప్రాంగణంలో నిర్వహించే రెండవ మహాసభను కలం కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ జిల్లా మహాసభలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య, ఐఎఫ్టబ్ల్యూజె జాతీయ కార్యదర్శి పీ. ఆనందం,తదితర ముఖ్య రాష్ట్ర నాయకులు

పాల్గొంటారని అన్నారు.ఈ మహాసభలో అర్హులైన సీనియర్ జర్నలిస్టులకు రాష్ట్ర నాయకత్వం చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో జర్నలిస్టులు చేను రామకృష్ణ, సర్వి నాగరాజు,పొడగంటి శేఖర్,పున్నం సారయ్య,కటకం రమేష్,పల్లె దేవేందర్,వేర్పుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం



చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ పార్టీ
అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని మెజారిటీతో గెలిపించాలి
రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):
వికారాబాద్ జిల్లా కులకచర్ల మరియు చౌడపూర్ మండల బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు,జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని బీజేపీ కార్యకర్తలు అహర్నిశలు కృషి చేసి గెలిపించాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కులకచర్ల,చౌడపూర్ మండలంలో ఉన్న ప్రతి గ్రామంకు 5 సార్లు తిరిగిన, ఇప్పుడు ఉన్న ఎంపి కనీసం ఒక్క సారైనా వచ్చిండా అని అన్నారు.అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఓట్లు తెరాస పార్టీ కోపం మీద వేసినారు తప్ప ప్రేమతో కాదని హెద్దేవా చేశారు. ఇప్పుడు బిజెపి పార్టీకి మంచి అనుకూల వాతావరణం ఉంది.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైతే తెరాస పార్టీ నుండి తీసుకొని రంజిత్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించినప్పుడే బిజెపి గెలుపు ఖాయం అయిందని అన్నారు.కాబట్టి కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై కాషాయం జెండా ఎగురవేయాలని అన్నారు.వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం,జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, బిజెపి సీనియర్ నాయకులు కాటన్ పల్లి ఆంజనేయులు,గణపురం వెంకటయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మైపాల్, చౌడపూర్, కుల్కచర్ల మండల అధ్యక్షులు బంధ్యయ్య, జె. సురేష్,మాజీ సర్పంచ్ జానకిరామ్,సౌమ్య రెడ్డి, దళిత మూర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం శ్రీనివాస్, దళిత మోర్చ జిల్లా కార్యదర్శి చౌడపూర్ శ్రీనివాస్,పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రియలేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వస్తువుల పంపిణీ




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్
చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డు అమ్మా నాన అనాద ఆశ్రమంలో రియలేబుల్ ట్రస్ట్ డైరెక్టర్ రవి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డిరాజు చేతుల మీదుగా అభాగ్యులకు పది లక్షల రూపాయల విలువైన వస్తువులు పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్, బోడిగె బాలక్రిష్ణ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యక్ష దైవాలు

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

వినీల ఆకాశంలో వెన్నెలను
కురిపించే చంద్రుని నేనైతే
ఆ చంద్రుని వెనుక ఉన్న
దేవుళ్ళు మా అమ్మానాన్నలే,
వేగంగా దూసుకొచ్చే రాకెట్ నేనైతే
రాకెట్లను దూసుకెళ్లేలా చేసింది
జన్మనిచ్చిన మా అమ్మ నాన్నలే
అందరికీ ప్రేమ పంచేది నేనైతే
నన్ను మంచివాన్నిగా తీర్చిదిద్ది
మా అమ్మానాన్నలే,,,
పేద ప్రజలకు సేవకుడిని నేనైతే
వారికి సేవ చేయడానికి స్ఫూర్తిని
కలిగించింది అమ్మానాన్నలే
ఉన్నత స్థానంలో ఉన్నది నేనైతే
ఆ స్థాయిలో ఉండడానికి పునాది
రాళ్లు పేర్చింది అమ్మ నాన్నలే
ఎంత ఎదిగిన ఒదిగి ఉండేది నేనైతే
ఆ గౌరవాన్ని పొందుటకు
క్రమశిక్షణ
నేర్పించింది మా అమ్మానాన్నలే ,,,
బంధాలకు విలువ నిచ్చే వ్యక్తిని
నేనైతే
ఆ బంధాల విలువ గుర్తించేలా
చేసింది మాత్రం అమ్మానాన్నలే
కష్టాలను అర్థం చేసుకునే వ్యక్తిని
నేనైతే
ఆ కష్టాలను పరిష్కరించే శక్తిని
కలిగించింది మా అమ్మానాన్నలే,,,

పేరు ప్రతిష్టలు పొందే వ్యక్తిని
నేనైతే
ఎలాంటి కీర్తి ఆశించని ప్రత్యక్ష
దైవాలు
మా అమ్మానాన్నలే
బ్రహ్మోత్సవాలలో ఊరేగే దేవుడికి
దండం పెట్టడం కంటే
ఇంట్లో ఉన్న అమ్మానాన్నల
పాదాలకు
దండం పెట్టడమే అదృష్టం,,,

అమ్మానాన్నలు మా వైపు చూస్తే
చాలు
వాళ్ల చల్లని చూపులతో
పులకరించిపోతాం
చిన్నప్పుడు ఇంట్లో అల్లరి చేస్తూ
ఉండే
కొరుముద్దలు తినిపించింది
అమ్మానాన్నలే
అమ్మానాన్నల సేవ కోసం మళ్లీ
మళ్లీ
నేను వారి బిడ్డనై పుడతా
రోజు క్రమం తప్పకుండా
అమ్మానాన్నల పాదపద్మములకు
నమస్కరిస్తా
వారి సేవకై ఎల్లప్పుడూ నేను
సిద్ధమే,,

## కరెంట్ షాక్ తో యువకుడు మృతి

ప్రజా గొంతుక మార్చి 26 నారాయణఖేడ్ ప్రతినిధి



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబానికి చెందిన ఈదులాగు ప్రశాంత్ మంగళవారం తన షాప్ లో కరెంటు షాక్ కొట్టడంతో స్థానిక ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యంలో తుదిశ్వాస విడిచారు.అనంతరం గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు మాట్లాడుతూ... అతను గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ చిరునవ్వుతో పలకరింపుతో ఉండే వాడు అని అలాంటి వ్యక్తి ఇప్పుడు మా మద్యలో లేకపోవడం అనేది చాలా బాధాకరం అని పేర్కొన్నారు.

## జయప్రకాశ్ కు ఉత్తమ అవార్డు అందజేత




ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి :
రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పనిచేస్తున్న టిబి నోడల్ పర్సన్ జయప్రకాశ్ కు ఉత్తమ అవార్డ్ ను గద్వాల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శశికళ, డిప్యూటి డి ఎమ్ హెచ్ ఓ మరియు టిబి ప్రోగ్రామ్ ఆఫీసర్ అయిన డాక్టర్ సిద్దప్ప జయప్రకాశ్ కు ఉత్తమ అవార్డ్ ను అందజేశారు.మంగళవారం గద్వాల్ జిల్లా కేంద్రంలోనీ వైద్య ఆరోగ్య శాఖలో జరిగిన క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో జయప్రకాశ్ కు ప్రశంసాపత్రం ను అందజేశారు.జయప్రకాశ్ కు ఉత్తమ అవార్డ్ రావడం పట్ల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు, రామకృష్ణ, హెలెన్, రంజిత్ కుమార్, ఏ ఎన్ ఎమ్ లు, ఆశా కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# సామాజిక మాధ్యమాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వాట్సప్, ఫేస్‌బుక్ గ్రూపుల సంఖ్య పెరిగింది. అభ్యర్థులు, పార్టీల అభిమానులు సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో ఎన్నికల సంఘం ప్రతి అంశంపైనా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసింది. నగరంలోని ప్రతి పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేశారు. వీరు సామాజిక మాధ్యమాల వేదికగా జరిగే చట్టవ్యతిరేక కార్యకలాపాలను గుర్తించి సుమోటోగా కేసులు పెట్టి దర్యాప్తు చేస్తున్నారు.

**హద్దు దాటితే తిప్పలు తప్పవు**

చేతిలో ఫోన్ ఉంది కదా అని హద్దు దాటి పోస్టులు పెడితే తిప్పలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. పార్టీలు, అభ్యర్థుల గొప్పతనాన్ని చెప్పుకునే క్రమంలో సోషల్ మీడియా వేదికగా వాగ్వాదాలు చోటుచేసుకునే అవకాశం ఉంటుంది. ప్రత్యర్థులను కించపరిచేలా, వ్యక్తిగత దూషణలు, రెచ్చగొట్టేలా వాయిస్ మెసేజ్‌లు, ఫొటోల మార్ఫింగ్, వాస్తవ విరుద్ధ, ఇతర అసభ్యకర పోస్టులు పెట్టిన వారికి మద్దతిస్తూ కామెంట్లు చేసిన వారిపై, అడ్మిన్‌పై కేసులు పెడుతున్నారు. సోషల్ మీడియా గ్రూపుల ద్వారా ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే తాయిలాల పంపిణీపై నిఘా ఉంచారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు పాల్పడేవారిపై ఐటీ చట్టం, ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తారు.

**అడ్మిన్ బాధ్యతలు ఇలా**

వాట్సప్, ఫేస్‌బుక్‌లోని ప్రతి పోస్టింగ్‌కు అడ్మిన్ బాధ్యత తీసుకోవడంతో పాటు గ్రూపులోని ప్రతి సభ్యుని పేరు, చిరునామా తెలిసి ఉండాలి.




సభ్యులను గ్రూపులో చేర్చుకునే ముందు వారి అనుమతి తీసుకోవాలి, నిబంధనలకు విరుద్ధంగా పోస్టింగులు పెట్టే సభ్యులను తొలగించి స్థానిక పోలీసులకు తెలియజేయాలి.
అడ్మినే వివాదాస్పద, అభ్యంతరకర, వర్గాలను రెచ్చగొట్టే విధంగా పోస్టింగ్‌లు పెడితే ఐటీ చట్టం ఐపీసీ సెక్షన్ 153(ఎ) కింద కేసు నమోదు చేస్తారు. 3- 5 ఏళ్ల వరకు జైలుశిక్ష పడే అవకాశం ఉంది.

## ట్రైని ఫారెస్ట్ బీట్ అధికారులకు శిక్షణ తరగతులు

ప్రజాగొంతుక న్యూస్//ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి//మార్చి 27//



శనివారం రోజున మంచిర్యాల లోని స్థానిక కెమిస్ట్ భవన్ లో తెలంగాణ ఫారెస్ట్ అకాడమీకి చెందిన 34%ష్ఠ% బ్యాచ్ ఫారెస్ట్ బీట్ అధికారులకు వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 మరియు తెలంగాణ ఫారెస్ట్ యాక్ట్ 1967 పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా హైదరాబాద్ టైగర్ కన్సర్వేషన్ సొసైటీ %ఒ% సెంటర్ ఫర్ వైల్డ్ లైఫ్ స్టడీస్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ మరియు న్యాయవాది రామిండ్ల తిరుపతి ట్రైని ఫారెస్ట్ బీట్ అధికారులకు శిక్షణ తరగతులు బోధించాడు. ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహణలో మంచిర్యాల న్యాయవాది నటేశ్వర్, మంచిర్యాల ఫారెస్ట్ రేంజ్ అధికారి మరియు ట్రైనీ ఫారెస్ట్ బీట్ అధికారుల ఇన్చార్జ్ ఆఫీసర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ట్రైని ఫారెస్ట్ బీట్ అధికారులు మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ కార్యక్రమాల వల్ల చట్టాలపై అవగాహనా కలగడమే కాకుండా చట్టాలపై ఉన్న సందేహాలు నివృత్తి చేసుకోవడానికి మరియు వృత్తి నిర్వహణలో ఎంతో బాధ్యతగా వ్యవహరించడానికి ఈ శిక్షణ తరగతులు చాలా ఉపయోగ పడతాయని అని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమం లో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు సంబంధిచిన అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిని అరికడదాం...!



యాదమ్మ, విజయలక్ష్మి,రత్నమ్మ,వెంకటమ్మ, జ్యోతి, జంగమ్మ, శ్రీలత,సుజాత, మంగమ్మ,భారతమ్మ,స్టాఫ్ నర్స్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

వైద్యాధికారి డాక్టర్ మాధురి, సిహెచ్వో చంద్ర ప్రకాష్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి డాక్టర్ మాధురి, సిహెచ్వో చంద్ర ప్రకాష్ ఆధ్వర్యంలో జాతీయ క్షయ వ్యాధి నివారణ దినోత్సవంను ఘనంగా నిర్వహించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్షయవ్యాధి మైకోబాక్టీరియయం టుబెర్కులోసిస్ అనే బాక్టీరియా వలన వస్తుంది. ఊపిరితిత్తులు గొంతు టిబి ఉన్న వాళ్ళు దగ్గినప్పుడు ఆ తుంపరలు మీద పడ్డప్పుడు టీబి వ్యాధి సోకుతుందని తెలిపారు.ఇది అంటువ్యాధి ఒకరి నుండి ఇంకొకరికి సోకుతుందని అన్నారు.

లక్షణాలు రెండు మూడు వారాల నుండి ఎడతెరిపి లేకుండ దగ్గు రావడం, తెమడ పడటం, అందులో రక్తం పడడం. జ్వరం రోజు విడిచి రోజు రావడం 100 డిగ్రీల లోపే ఉండటం. ఆకలి కాకపోవడం. బరువు తగ్గడం. ఛాతినొప్పి దగ్గినప్పుడు రక్తం పడడం మొదలగు లక్షణాలు కనిపిస్తాయి. స్కానింగ్,గల్లా పరీక్ష ద్వారా టీబి రోగాన్ని నిర్ధారించవచ్చు.6 నెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే తగ్గిపోతుంది. ప్రతినెల క్షయవ్యాధి గ్రస్తులకు రూ "500 రూపాయల చొప్పున 6 నెలలు వారి అకౌంట్ లోకి ట్రాన్స్ఫర్ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్వరూపరాణి, సూపర్వైజర్స్

## ఘనంగా ధర్మబిక్షం 13 వర్ధంతి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

స్థానిక చౌటుప్పల్ పట్టణ గౌడ సంఘం కార్యలయం వద్ద తెలంగాణ సాయుద పోరాట యోదుడు కల్లు గీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి బొమ్మగాని ధర్మ బిక్షము 13వ వర్ధంతి సందర్భంగ పట్టణ కమిటి ఆద్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది.గౌడ సంఘం ఆద్యక్షులు చింతకింది అంజయ్య గౌడ్ మాట్లాడుతూ మాజీ లోక్ సభ నాయకులు, మాజీ శాసనసభ సభ్యుడి గా గౌడుల హక్కుల సాదనకై గీత పనివారాల సంఘం ఏర్పాటు చేసి గౌడ కులస్తుల హక్కుల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్రి ధర్మ బిక్షం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రదాన కార్యదర్శి తోరుపునూరి వెంకటేశ్ గౌడ్ మాజి అద్యక్షులు బత్తుల లక్ష్మీ గౌడ్ మున్సిపల్ వ్యైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ మాజి గ్రాందాలయ చైర్మన్ ఉడుగు మల్లేశ్ గౌడ్,కౌన్సిలర్ అరుణబాలక్రిష్ణగౌడ్ కాసుల వెంకటేశ్ గౌడ్ మునుకుంట్ల జంగయ్యగౌడ్ నాగరాజుగౌడ్ ,స్వామీగౌడ్ శివగౌడ్ రవిగౌడ్, సత్యనారాయనగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోటా పోటీగా సాగిన కుమ్మరిపెల్లి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్




ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండలం కుమ్మరిపెల్లి గ్రామంలో ఫిబ్రవరి 18న ప్రారంభమైన కుమ్మరిపెల్లి క్రికెట్ టోర్నమెంట్ విలేజ్ టు విలేజ్ పోటీలు నిర్వహించి, ఫైనల్ మ్యాచ్ మంగళవారం రోజు మైతాపూర్, మేడిపల్లి గ్రామాల మధ్య పోటా పోటీగా కొనసాగింది. ఫైనల్ మ్యాచ్ లో మైతాపూర్ టీం విన్నర్ గా నిలువగా, మేడిపల్లి టీం రన్నర్ గా నిలిచింది. మొదటి బహుమతి 20000 రూపాయలతో పాటు ట్రోపీని మైతాపూర్ టీంకు అందజేశారు. రెండవ బహుమతి 10000 రూపాయలతో పాటు ట్రోఫీని మేడిపెల్లి టీంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైజ్ మనీ స్పాన్సర్ కల్వకోట కార్తిక్, ట్రోఫీ స్పాన్సర్స్ యం.డి. షేక్, పెనుకొండ గణేష్, బుల్స్ యూత్ సభ్యులు, ఓల్లాల నవీన్, క్రికెట్ నిర్వాహకులు శివమణి, ఉడుత రాం సురేష్, శ్రీను,గంగన్న, మరియు రాజేందర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లికి ఆర్థిక సహాయం



గొప్ప మనసు చాటుకున్న

హైద్రాబాద్ కు చెందిన జై కిషన్ జోహార్

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ 5 వార్డు గ్రామానికి చెందినవారు గంట్లవెల్లి యాదమ్మ తన కూతురు వివాహానికి జరిపించాలని నిచ్ఛయించుకున్నారు ఆర్థిక స్తోమత కారణంగా ఇబ్బందులు పడుతున్న ఈ విషయం తెలుసుకొన్న సింగపాగ లక్ష్మయ్య మాజీ వార్డు మెంబర్. మరియు హైదరాబాద్ చెందిన కిషన్ జోహార్ ను సంప్రదించడం జరిగింది. వారు తక్షణమే 5000 రూపాయలు నగదును పంపించడం జరిగింది తన వంతు సహాయంగా పెళ్లి కానుక అందించారు కష్టం కాలంలో ఆదుకున్న హైదరాబాద్ కు చెందిన జై కిషన్ జోహార్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## బీజేవైఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా నియమితులైన అనిల్ కుమార్ రజక

బీజేవైఎం వికారాబాద్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)



బీజేవైఎం వికారాబాద్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా నియమితులు అయినా సందర్భంగా అనిల్ కుమార్ రజక మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను బీజేవైఎం జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా నియమించిన చిట్యాల సాయి చరణ్ రెడ్డి కి మరియు బిజెపి జిల్లా నాయకత్వానికి నా కృతజ్ఞతలు నాకు ఇచ్చిన ఈ బాధ్యతను పార్టీ బలోపేతానికై కృషి చేస్తానని మాట ఇస్తున్నాను అని అన్నారు మరియు

బీజేవైఎం జిల్లా కమిటీలో నియమితులైన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తున్న దుకాణదారులకు జరిమానా





ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు మంగళవారం రోజున కోరుట్ల పట్టణంలోని పండ్ల దుకాణాలు, కూరగాయల దుకాణాలు, వీధి వ్యాపారులు మరియు కిరాణా షాపులు మొదలగు వాటిని తనిఖీ చేసి, సింగిల్ యూత్ ప్లాస్టిక్ ఉపయోగిస్తున్న వారికి జరిమానాలువిధించారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ, వీధి వ్యాపారులు మరియు పండ్ల దుకాణాలు, కూరగాయల దుకాణం యజమానులు, కిరాణా షాపుల వారు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను బహిష్కరించి, పర్యావరణానికి మేలు కలిగే విధంగా సహకరించాలని కోరారు .లేనియెడల భారీ జరిమానాలు విధించి దుకాణాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ అంజయ్య మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన అయిలాపూర్ సింగిల్ విండో ఛైర్మెన్



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటిల అమలు చేయడం పట్ల ఆకర్షితులై ,కోరుట్ల నియోజక వర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని మంగళవారం రోజున కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు ఆధ్వర్యంలో అయిలాపూర్ సింగిల్ విండో ఛైర్మెన్ చింతకుంట సాయిరెడ్డి మరియు సింగిల్ విండో డైరెక్టర్లు ఏలేటి మల్లారెడ్డి, నల్ల నర్సు, అనంతం, ఆవునూరి గంగారెడ్డి,మాజీ జడ్పీటీసీ బండ్ల సరోజన, కుంటాల వికాస్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు కొంతం రాజం, ఎంపీటీసీ-2 చింతకుంట వనిత సంజీవ్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు నక్క సుధీర్, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు శశింధర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, ధర్మారం, మాదాపూర్ గ్రామాల ఎంపీటీసీ లు శుభాష్ రెడ్డి, కృష్ణ రెడ్డి, కోరుట్ల పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు నయీమ్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, తిమ్మాపూర్ పాక్స్ ఛైర్మెన్ బాస శ్రావణ్,మెట్టుపల్లి మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు పన్నాల మాధవ్ రెడ్డి సీనియర్ నాయకులు గడ్క సందయ్య,నాగునూరు గంగాధర్, గడప శంకర్, కరిపెల్లి అజయ్ రెడ్డి, గోపిడి నారాయణ, ఏలేటి పుల్లారెడ్డి,బెజ్జారపు వెంకట స్వామి బాధ విజయ్, మారుపాక సుమన్,ముక్కెర రాజేష్, గడ్డం హన్మక్క, ఎనుగందుల పద్మ, మహేష్, రాజు, రాజేందర్, శివ, మధు, పన్నాల లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పద్మశాలి పట్టణ అధ్యక్షులు జక్కుల ప్రసాద్ దంపతులు

పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల పట్టణ పద్మశాలి కులోన్నత సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు జక్కుల ప్రసాద్ లలిత దంపతులతో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన వాజీద్ లు మంగళవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి జువ్వాడి నర్సింగరావు ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బి సి సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ మహిళా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడేపు మధు ఎంబేరి సత్యనారాయణ మార్గం ప్రతాప్ పోతుగంటి శంకర్ గౌడ్ తుపాకుల బాజన్న అవునురి కాశీరెడ్డి పసుల కృష్ణప్రసాద్ కటుకం దివాకర్ పెంట అశోక్ అంజిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కోరుట్ల క్రికెట్ అసోసియేషన్ అధ్వర్యంలో ఇఫ్తార్ పార్టీ



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల క్రికెట్ అసోసియేషన్ అధ్వర్యంలో పట్టణంలోని ఎ.జే.యం కన్వెన్షన్ లో కోరుట్ల క్రికెట్ అసోసియేషన్ ఇఫ్తార్ పార్టీ మంగళవారం రోజున ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల క్రికెట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ పాల్గోన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల క్రికెట్ అసోసియేషన్ నాయకులు అబ్బుబాకర్ సిద్దికి,అర్షద్,అబ్దుల్ హమీద్, మజహర్,మోషిన్,షారుక్ ,క్రికెట్ ఆటగాళ్లు మరియు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్దిమడుగు హుండీ లెక్కింపు ... మూడు నెలలకు ఎంతంటే...?



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- పదరా మండలం మద్దిమడుగు గ్రామంలో వెలసిన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవస్థానం హుండీ మంగళవారం లెక్కింపు చేశామని ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ తెలిపారు.భక్తులు సమర్పించిన కానుకలు లెక్కించగా నగదు రూ. 16 లక్షల 9 వేల 351 కాగా, మిశ్రమ వెండి 1650 గ్రాములు వచ్చిందన్నారు. ఈ లెక్కింపులో తహసీల్దార్ రామ్ కోటి, ఈవో రంగాచారి, జైపాల్ రెడ్డి, జంగయ్య, పూజారి వీరయ్య శాస్త్రి, రవిశర్మ, డి.చందు నాయక్,అర్.రవి రాథోడ్,లక్ష్మణ్ నాయక్, నాగులు నాయక్,కుమార్, జిపి కార్యదర్శి అశోక్ కుమార్, పదరా ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్, సిబ్బంది, దేవాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి ఆలయ కార్యాలయంలో మృతదేహం

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి



భద్రాద్రి ఆలయ కార్యాలయంలో మృతదేహం కలకలం సృష్టించింది. రామాలయానికి చెందిన సీఆర్డీ కార్యాలయం పై అంతస్తులోని బాత్రూంలో మృతదేహాన్ని ఆఫీసు సిబ్బంది మంగళవారం ఉదయం గుర్తించారు. మృతుడు ఖమ్మం పట్టణానికి చెందిన జాఫర్ అని, ఆయన రామాలయం ఆధ్వర్యంలో కొత్తగా నిర్మిస్తున్న వసతి భవనాల్లో టైల్స్ వేసే పనికి వచ్చినట్టు చెబుతున్నారు. కార్యాలయ సిబ్బంది ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.దీనిపై పూర్తి వివరాలు తెలియాల్సిఉంది.

## వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి :: ములుగు జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ.






ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మార్చి 26 :వేసవి కాలంలో గ్రామలలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో త్రాగునీటి పై సమీక్ష సమావేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాలలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రామాల వారిగా జనాభా, నీటి నిల్వ సామర్థ్యం, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఫిల్లింగ్, హ్యాండ్ పంప్స్ , వాటి పనితీరు గురించి అధికారు లను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.

నిరుపయోగంగా ఉన్న హ్యాండ్ పంప్స్ ను మరమ్మత్తులు చేసి వెంటనే ఉపయోగంలోకి తేవాలని సూచించారు. వేసవికాలంలో త్రాగునీటి విషయంలో అధికారులు వాటర్ రిజిస్టర్ ను నిర్వహించా లని గ్రామంలో నూతనంగా మంజూరు ఐనా పనులు మరమ్మతులు చేసిన పనుల వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు.

నీటి ఎద్దడి సమస్య ఉన్నా గ్రామాలను గుర్తించి ప్రతి ఇంటికి నీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్త కుండా చూడాలని రాబోయే మూడు నెల లలో గ్రామాల లోని ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు అందించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, ఎన్పీడీసీఎల్ డిఈ నాగేశ్వరరావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ మల్లేశం, మండలాల ప్రత్యేక అధికారులు, గ్రామాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## కనిపించకుండా పోయిన వ్యక్తి

మనోహరాబాద్ 26మార్చ్(ప్రజా గొంతుక)



ఇంట్లో చెప్పకుండా వెళ్ళిపోయిన వ్యక్తి కనిపించకుండా పోయిన సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం జీడిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.వివరాలకు వెళితే తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన దొంతి రమేష్ బతుకుదెరువు కోసం నాలుగు సంవత్సరాల క్రితం భార్య,పిల్లలతో కలసి జీడిపల్లి గ్రామానికి వచ్చి,ఓ ప్రైవేటు కంపనీలో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.ఈ క్రమంలో 25-03-2024 నాడు రాత్రి మద్యం తాగి వచ్చి భార్యతో గొడవపడి ఇంట్లో నుండి వెళ్ళిపోయాడు.చుట్టూ ప్రక్కల వాళ్ళను,బంధువులను వాకబు చేసిన ఫలితం లేకపోయింది.భార్య దొంతి సునీత ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపారు.

## మానవత్వం చాటుకున్న మహెూన్నతుడు



మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన శరతన్న...

**కులకచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం, కులకచర్ల మండలం, ముజాహిద్పూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బంటు సుక్కమ్మ అనారోగ్యం కారణంతో సోమవారం రాత్రి మరణించారు.ఈ విషయం తెలుసుకున్న కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి,ప్రగాఢ సానుభూతి తెలిపినారు.ఈ కార్యక్రమంలో పోమాల నరేష్,చాపల శ్రీనివాస్, తన్యం శివ,శ్రీకాంత్, వెంకటేష్,కృష్ణ, నర్సింలు,నవీన్,శివకుమార్,రాము, శివ,కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓదెల లో న్యాయస్థానం ఏర్పాటు హర్షనీయం

### - మేమే సాధించామని కొందరు గొప్పలు చెప్పుకోవడం శోచనీయం

### - అడ్వకేట్ అంబాల రాజు

ప్రజా గొంతుక పెద్దపల్లి :




పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జ్ మరియు జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఏర్పాటుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయడంపై ఇందుర్తి గ్రామానికి చెందిన అడ్వకేట్ అంబాల రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన న్యాయస్థానం ఏర్పాటు కొరకు జరిగిన ప్రయత్నాలను విలేకరుల సమావేశంలో వివరించారు.

ఓదెలలో కోర్టు ఏర్పాటుకు తాను మరియు అడ్వకేట్ చిలుక ఆనంద్, కొమిరె గ్రామానికి చెందిన మూల శ్రీధర్ రెడ్డి , తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ కార్యదర్శి పులి దేవేందర్ రెడ్డి , లక్ష్మి,లతో కలిసి విశేషంగా శ్రమించామని తెలిపారు. ఈ క్రమంలో సుల్తానాబాద్ కు చెందిన కొందరు న్యాయవాదులు ఓదెలలో కోర్టు ఏర్పాటును అడ్డుకోవడానికి ప్రయత్నించినా న్యాయస్థానం ఏర్పాటుకు తాము విశేషంగా శ్రమించి విజయం సాధించామని పేర్కొన్నారు. గూడెం గ్రామ సర్పంచి గోవిందుల ఎల్లస్వామి తోపాటు స్థానిక శాసనసభ్యులు విజయరమణారావు, సహకారంతో కోర్టు ఏర్పాటు సాధ్యపడిందని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న గూడెం గ్రామానికి చెందిన ఉప్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ..ఇందరి సమిష్టి కృషితో కోర్టు ఏర్పాటు సాధ్యపడితే, హైకోర్టుకు చెందిన స్థానిక న్యాయవాది పొలాస శంకర్ తాను ఒక్కడి వల్లనే న్యాయస్థానం ఏర్పాటు సాధ్యమైందని మీడియాలో ప్రచారం చేసుకోవడం సరి అయింది కాదన్నారు. ఎన్నికల కోడ్ అమలు కారణంగా ఉత్తర్వులు బహిర్గత పరచడం సరి అయిన చర్య కానప్పటికీ అత్యుత్సాహంతో ఆయన ప్రకటించడం శోచనీయమన్నారు. ఈ ఉత్తర్వుల అమలులో ఆటంకాలు ఏర్పడితే ఆయనే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## అచ్యుతాపురంలో వైభవంగా ముత్యాలమ్మ జాతర



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో మంగళవారం ముత్యాలమ్మ జాతరను కోయ సాంప్రదాయాలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలనే సంకల్పంతో 25వ తేదీన సోమవారం ప్రారంభమైన ఈ జాతర మంగళవారం భక్తులు మొక్కులు చెల్లించుకోవడంతో ముగిసింది. గ్రామ ప్రజలు మొక్కులు చెల్లిస్తూ మేళతాళాలతో సమరం చేస్తూ వీరగంపని ఎత్తుకొని ఊరి పొలిమేర దాకా ముత్యాలమ్మ తల్లిని సంతోషంగా సాగనంపారు. ఈ వేడుకల్లో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సోంది మల్లు దొర, కార్యదర్శి వెంకట్, పిసోడి మారయ్య, గ్రామ పెద్దలు కోయ పూజారులు, తెల్లం ధర్మయ్య, తెల్లం వీరస్వామి, తెల్లం లక్ష్మీ నరసు, కనితి నారాయణ, పూనం రామ్మూర్తి, గ్రామ ప్రజలు జాతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల పైననే నిల్వ ఉన్న మురికి నీళ్లు

### పాటించుకొని అధికారులు

### అండర్ డ్రైనేజ్ లేదా ఇంకుడు గుంతలైన ఏర్పాటు చేయాలి

ప్రజాగొంతుక,చౌదాపూర్:



మండల కేంద్ర పరిధిలోని వీరాపూర్ గ్రామంలో సీసీ రోడ్ల పైననే మురికి నీటిని వదులుతూ చుట్టుముట్టు ఉన్న ప్రజలను రోగాల బారిన పడేస్తున్నారని,ఆ నీరు నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతూ ఇంటిలో కూడా ఉండలేకపోతున్నామని చుట్టుపక్కల ఉన్న కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దోమల వల్ల ఈగల వల్ల టైఫాయిడ్,మలేరియా,డెంగ్యూ జ్వరాలు కూడా వస్తున్నాయని,ఆ నీరు పోవడానికి పరిష్కార మార్గం చూపమని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చుట్టుముట్టు ఉన్న ప్రజలతో మాట్లాడి అండర్ డ్రైనేజ్ నిర్మిస్తారా లేక ఇంకుడు గుంతలైన కొట్టించి పరిష్కార మార్గం చూపుతారో అని అధికారులను వేడుకుంటున్నారు.

## జల సేకరణ వారోత్సవాలు




ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

జల సేకరణ వారోత్సవాల సందర్భంగా త్రినిటి విద్యార్థని,, విద్యార్థులు హైద్రాబాద్ మహానగర నీటి పారుదల మరియు శివెజ్ బోర్డ్ సంస్థ నిర్మించి నిర్వహిస్తున్న వాటర్ హార్వేష్టింగ్ టిం పార్క్ జూబ్లీహిల్స్ 51రోడ్ నెంబర్ 51లో గల ఈ పార్క్ దేశము నందు రెండవది తెలంగాణ రాష్ట్రం నందు మొట్టమొదటిది ఈ పార్క్ నందు 40 రకాలుగ వాన నీటీని వడిసి పట్టే అక్కడనే భూమిలోకి ఇంకే విదంగా భూమి యొక్క లబ్యతను నీటి లబ్యతను పెంచె విదంగా ఉన్న ఈ 40 రకాల ఇనుకుడు పద్దతులను రాష్ట్ర ఇనుకుడు గుంతల ప్రత్యేక అదికారి జాల సత్యనారాయన జల వనరుల జనరల్ మేనేజర్ ఎస్ హరి శంకర్, విచ్చేసి వర్షపు నీటి యొక్క షేకరణ అవసారాన్ని 40 రకాలుగ ఏ విదంగా చేయవచ్చు పని వివరంగా డాక్యుమెంటరి ద్వార వివరించారు. ప్రతి విద్యార్థిని, విద్యార్థులు, వర్షపు నీటి సెకరణను విదిగా తమ తమ ఇంటిలో గ్రామలలో నిర్వర్తించవలెనని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ వైస్ ఛైర్మన్ యనాల ప్రభాకర్ రెడ్డి, త్రినిటి విద్యా సంస్థల ప్రిన్సీపాల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జీని మంజుల త్రినిటి విద్యా సంస్థల చైర్మన్ కేవిపి క్రిష్ణారావు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):** వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలోని శివని పెద్ద రామయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.ఈ విషయం తెలుసుకున్న బోలసని భీంరెడ్డి వెంటనే స్పందించి ఆ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది.అదేవిధంగా మృతుని కుటుంబానికి మనోధైర్యం చెప్పి, అన్నివేళలా మీ కుటుంబానికి అండగా ఉంటామని మనో ధైర్యం చెప్పినారు ఈ కార్యక్రమంలో చెలిమిళ్ల ఆనందం, మాజీ సర్పంచ్ వెంకటయ్య, రామచంద్రయ్య ఎల్లయ్య,నరసింహులు, వినోద్ నర్సింలు,వెంకటయ్య, ఎల్లయ్య, వెంకటయ్య,లక్ష్మయ్య, వెంకటయ్య,పెద్ద నరసింహులు మొగులయ్య, మొగులయ్య,లక్ష్మయ్య,చంద్రయ్య,భాను,మురళి తదితరులు ఉన్నారు.

## వరి కోతల షెడ్యూల్ ప్రకారం ధాన్యం కొనుగోలు

# కేంద్రాలను ప్రారంభించాలి:: రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి.

ధాన్యం కొనుగోలు, త్రాగునీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.

ప్రజాగొంతుక న్యూస్/
ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు మార్చి 26:యాసంగి 2023-24 ధాన్యం వరి కోతల షెడ్యూల్ ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.
మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు, వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళికపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, యాసంగి పంట కోతలకు వస్తున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వరి కోతల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తననియమావళిని అనుసరిస్తూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, అధికారులు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం చేయాలని, ఎక్కడా ప్రజా ప్రతినిధులు పాల్గొనవద్దని అన్నారు.
ప్రతి జిల్లాలో వరికోతలనను సరించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు షెడ్యూల్ రూపొందించు కోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కల్పించాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ తెలిపారు.
యాసంగి పంట కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా 7149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా, టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. అన్నారు.
ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడి క్లీనర్లు,తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు, టార్పా లిన్లు, గన్ని బ్యాగులు సన్నద్ధం చేసుకోవా లని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించా లని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో రైస్ మిల్లులకు రవాణా చేసేందుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.
చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎక్కడ తక్కువ ధరకు అమ్ముకోవా ల్సిన అవసరం లేదనే సందేశం రైతుల వద్దకు వెళ్లేలా అవగా హన కల్పించాలని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తేమ శాతంపై విస్తృత అవగాహన కల్పించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.
సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.
ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైస్ మిల్లర్ల వద్ద హమాలీల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని తీసుకుని వచ్చే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో వరిసాగు చేస్తున్న రైతులకు సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.
వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతా ధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సిఎంఆర్ రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు.
వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవా లని, క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ త్రాగు నీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించా లని, ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డు స్థాయిలో త్రాగునీటి సరఫరాకు ప్రణాళి కలు తయారు చేసుకోవాలని, త్రాగునీటి పైప్ లైన్ లీకేజీలు అరికట్టాలని తెలిపారు.
జిల్లాలో త్రాగునీటి అవసరాల మేరకు బోరు బావులను, పాత త్రాగునీటి సరఫరా మోటార్లను పునరుద్ధరించాలని, త్రాగునీటి సరఫరా నిమిత్తం అవసరమైన పనులను వెంటనే చేపట్టాలని, ఎక్కడ నిధులకు ఆటంకం లేనందున అత్యంత ప్రాధాన్యతతో త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలని అన్నారు.
గ్రామీణ నీటి సరఫరా శాఖ పరిధిలో ఉన్న త్రాగునీటి వ్యవస్థను ఒకసారి పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు పూర్తిచేయాలని తెలిపారు. త్రాగునీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ప్రత్యామ్నా య ఏర్పాట్లు చేసేందుకు సన్నద్ధం కావాలని ప్లాన్ బీ తయారు చేసుకోవా లని అన్నారు.
వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో ఏర్పాటు చేయబోయే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం దిగుబడి ప్రకారం అవసరమైన మేర ప్యాడి క్లీనర్లు, డిజిటల్ కాంటాలు, టార్పాలిన్లు ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, డి సి ఎస్ ఓ రాంపతి, డి సి ఓ సర్దార్ సింగ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ చంద్ర, జిల్లా రవాణా శాఖ అధికారి సిరాజ్ అహ్మద్, లీగల్ మెట్రాలజి అధికారిని శ్రీలత, మార్కెటింగ్ కమిటి సెక్రటరీ సుచరిత, పాల్గొన్నారు.

# అరచేతిలోనే బూచాడు



బడిపంతులు సినిమాలో టీవీలో బూచాడున్నాడనే పాట కాదు, ఇక్కడ అరచేతిలోని సెల్‌ఫోన్లల్లోనే 'పెగాసస్' బూచాళ్లే కాదు, స్థానిక బూచాళ్లూ నిండిపోయారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మోడీ 2001లో గుజరాత్ సీఎం అయిన తర్వాత ప్రారంభమైన 'డీప్‌స్టేట్' నమూనా నేడు దేశమంతా యధేచ్ఛగా విస్తరించింది. ఇప్పుడు మన రాష్ట్రంలో అదే హాట్‌టాపిక్. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా? అన్నట్టు పైకిఎన్ని తిట్లు, శాపనార్థాలు పెట్టుకున్నా మోడీ దారిలోనే గులాబీబాస్ వెళ్తారనేందుకు నిదర్శనం నేడు చర్చనీయాంశమైన ఫోన్ ట్యాపింగ్ లొల్లి. కేంద్రంలోనీ మోడీ సర్కారు రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూనే ఉంది. తన వికృత చేష్టలను కొనసాగిస్తున్నది. రాష్ట్రంలోని గత బీఆర్ఎస్ సర్కారు తమ అధికారాన్ని శాశ్వతం చేసుకోవడానికి పాలన అడ్డంగా నడిపిందని చెప్పడానికి ఫోన్ ట్యాపింగే సాక్ష్యం. ఒకవైపు ఈడీ, ఐటీ, సీబీఐని ఉసిగొల్పి మోడీ, ఫోన్‌ట్యాపింగ్ ద్వారా కేసీఆర్ ప్రభుత్వాలు ఇష్టారాజ్యంగా వ్యవహరించాయని చెప్పడానికి ప్రస్తుతం దేశం, రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలే నిదర్శనం. రాజ్యంలో పరిపాలనను సక్రమంగా అందించడానికి, శాంతిభద్రతలు కాపాడటానికి పోలీసులు, సైన్యం తదితర రాజ్యాంగ వ్యవస్థలు కావాల్సి రావచ్చు. అయితే వీటిని స్వార్థ రాజకీయాల కోసం దుర్వినియోగం చేయడం ప్రజాస్వామ్య భారతంలో పరిపాటైంది. సాధారణంగా శాంతిభద్రతల కోసం, తమ పరిపాలన ఎలా ఉందో తెలుసుకోవడం, ప్రజలు ఏమీ కోరుకుంటున్నారో అంచనా వేయడం కోసం ఇంటెలిజెన్స్ వ్యవస్థ(నిఘా)ను వాడుకుంటారు. ఆ సంగతి వదిలేసి ప్రతిపక్షాలు, హక్కుల సంస్థల ప్రతినిధులు, మేధావులు, జర్నలిస్టులను టార్గెట్ చేస్తున్నాయి. జైల్లో పెట్టి పైశాచికానందాన్ని పొందుతున్నాయి. దేశాన్ని సరైన దిశగా నడిపించే చేతగాక తప్పుడు విధానాలు, అణచివేత చర్యలకు పాల్పడుతున్నాయి. అందుకే ప్రజల్లో నుంచి నిరసన, ఆందోళన గొంతుకలు ఉవ్వెత్తున లేస్తున్నాయి.

నేడు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ఢిల్లీ, జార?ండ్ ముఖ్యమంత్రులపైకి ఈడీ, ఐటీ, సీబీఐని ఉసిగొల్పింది. ఇతర బీజేపీయేతర రాష్ట్రాల్లో అడ్డంపెట్టుకుని ఇబ్బందుల పాల్జేసేందుకు నిరంతరం మోడీ సర్కారు ప్రయత్నిస్తూనే ఉంది. తెలంగాణ అందుకు మినహాయింపు కాదు. గత పదేండ్ల బీఆర్ఎస్ ఏలుబడిలో ఫోన్ ట్యాపింగ్ జోరుగానే సాగింది. ప్రణీత్‌రావు అరెస్ట్, రక్షకులే భక్షకుల వుతున్న వైనాన్ని తేల్చిచెప్పింది. సామాన్య ప్రజల ఆదేదన, ఆక్రందన వినేవారేరి!? ఏ తప్పుచేయకున్నా వికలాంగు డైన ప్రొఫెసర్ సాయిబాబాను ఏండ్ల తరబడి జైల్లో వేసిన ఘనత మోడీ సర్కారుదే కదా. ఇప్పటి ప్రధాని, అప్పటి గుజరాత్ సీఎం అయిన నరేంద్ర మోడీ తన ముఖ్యకార్యదర్శి పీకే మిశ్రా సహకారంతో ఫోన్‌ట్యాపింగ్‌ను చట్టబద్ధం చేసే వికృత ప్రక్రియకు 2003లోనే శ్రీకారం చుట్టారు. ఆ బిల్లును అప్పటి ప్రధాని వాజ్‌పెయి నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తూ, మళ్లీ గుజరాత్ అసెంబ్లీకి తిప్పిపంపారు. 2008లో ప్రతిభాపాటిల్, 2015లో ప్రణబ్‌ముఖర్జీలూ వెనక్కికొట్టారు. చివరకు 2019లో రాంనాథ్ కోవింద్ చేత ఆమోదముద్ర వేయించుకుని పబ్బం గడుపుకునే పనిలో ఉన్నారు. ప్రతిపక్షనేతలు శంకర్‌సింగ్ వాఘేలా, హారేన్‌పాండ్యా లాంటి నేతల ఫోన్లు ట్యాప్ చేయడానికి ఆ బిల్లులను తెచ్చినట్టు రుజువైంది.

బీఆర్ఎస్ పాలనలో అప్పటి ప్రతిపక్ష నేత, ఇప్పటి సీఎం రేవంత్‌రెడ్డితోపాటు సెలెబ్రెటీలు, వ్యాపారులు, జర్నలిస్టుల తదితర ప్రముఖుల ఫోన్లను ట్యాప్ చేయడం సహించరానిది. సీఎం ఇంటికి 300 మీటర్ల దూరంలో నిఘా డెన్‌ను నడపడం కూడా దుర్మార్గం.

వ్యక్తిత్వాలను మంటగలిపి, కుటుంబాలను రోడ్డుకిడ్చే పనులుచేసే రాజకీయ నేతలు, పోలీసు అధికారులను న్యాయస్థానాల బోనులో నిలబెట్టాల్సిందే. అక్రమార్కుల సొమ్ముతో హవాలా రాజ్యాలను నడిపే హక్కు అటు కేంద్రానికి, ఇటు రాష్ట్రానికి లేదు. అసలు ఫోన్ ట్యాపింగ్ చేయాలంటే కేంద్రం అనుమతి తప్పనిసరి. బీఆర్ఎస్ సర్కారుకు మోడీ ప్రభుత్వం అధికారికంగా అనుమతి ఇచ్చిందా? లేక లోపాయకారి ఒప్పందం మేరకు ఇద్దరూ కలిసే చేశారా? అలా కాకపోతే ఇజ్రాయిల్ నుంచి ఆధునిక పరికరాలను ప్రభాకర్‌రావు అండ్ కంపెనీ ఎలా తెచ్చారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. వ్యక్తిగత స్వేచ్ఛ అనేది రాజ్యాంగం సాకారం చేసిన ప్రాథమిక హక్కు. ఆ హక్కుకు భంగం కలిగితే, నేరుగా తమ మెట్లు ఎక్కొచ్చంటూ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు అందరి మదిలో ఉండాలి.

ఫోన్‌ట్యాపింగ్‌కు బాధ్యులైన ఎస్ఐబీ మాజీ చీఫ్‌తో సహా నిందితులందరినీ కోర్టుకిడ్చి చట్టప్రకారం శిక్షించాల్సిందే.

# మార్చిలోనే మండుతోంది





- 42.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు
- వారంరోజుల్లో మరింత పెరుగుదల

హైదరాబాద్:
రాష్ట్రంలో మార్చి నెలలో ఎండలు భగభగ మండిపోతున్నాయి. పది జిల్లాల్లో అప్పుడే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటిపోయాయి. ఆదిలాబాద్ జిల్లా తాళ్లమడుగులో మంగళవారం అత్యధికంగా 42.3 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. వచ్చే ఐదు రోజుల పాటు గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు అదనంగా నమోదయ్యే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వాతావరణం పొడిగా ఉంటుంది. గాలిలో తేమ శాతం కూడా తక్కువగా ఉండే అవకాశముంది. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో నల్లగొండ, భద్రాద్రి కొత్తగూడెం, కొమ్రంభీమ్ అసిఫాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్, సూర్యాపేట, పెద్దపల్లి, మంచిర్యాల్, నిజామాబాద్, ములుగు, హన్మకొండ, జయశంకర్‌భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, కరీంనగర్, జగిత్యాల, జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికను జారీ చేసింది. హైదరాబాద్‌లోనూ ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. జీహెచ్ఎంసీ పరిధిలో మంగళవారం అత్యధికంగా జూబ్లీహిల్స్‌లో 39.2 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. అయితే, ఈ నెల 31, ఏప్రిల్ ఒకటో తేదీన రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు పడే అవకాశముంది.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసిన శంషాబాద్ మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజయ్ యాదవ్

## చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి,భారీ మెజార్టీతో గెలిపించండి

ప్రజా గొంతుక :రంగా రెడ్డి జిల్లా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం గెలుపే లక్ష్యంగా నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం నిర్వహించడం జరిగింది.ఈసమావేశం లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా జరగబోయే ఎంపీ ఎన్నికల్లో కూడా ప్రతిఒక్క నాయకుడు,కార్యకర్త ఒక సైనికునిలా పని చేయాలనీ దిశానిర్దేశం చేసి చేవెళ్ల ఎంపీ అభ్యర్థిని రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్ పి.సంజయ్ యాదవ్, శంషాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి భారీ అధికం తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పార్టీ కోసం కష్టపడిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని వారికి పదవులు వారి ఇంటికి వస్తాయని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి నాయకులకు కార్యకర్తలకు సూచించారు.





## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకం కలిసిన శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్

ప్రజా గొంతుక :తెలంగాణ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ రాబోయే చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిని రంజిత్ రెడ్డి భారీ మెజారిటీ కస్టపడి శంషాబాద్ మండల్ తీసుకురావాలని చెప్పడం జరిగింది చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గెలిపించుకుంటాము చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నాయకులకు కాంగ్రెస్ పార్టీ గుర్తించి కార్పొరేషన్ పదవులను నామినేటెడ్ పదవులను ఇవ్వడం జరుగుతుందని కష్టపడి నా కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకొని చేవెళ్ల పార్లమెంటుపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకో రావాలని ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంటు కార్యకర్తల నాయకుల సమావేశంలో సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్



ప్రజాగొంతుక,చౌడాపూర్: చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మంగళవారం రోజున పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఆధ్వర్యం లో పార్లమెంట్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లపల్లి నరేందర్

ప్రజా గొంతుక :తెలంగాణ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నివాసమున మర్యాదపూర్వక కలిసి చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని సందర్భంగా ముఖ్యమంత్రికి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిలపల్లి నరేందర్ తెలియజేశారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలను నాయకులను కలుపుకొని భారీ మెజార్టీతో చేవెళ్ల పార్లమెంటుపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు ముఖ్యంగా జలపల్లి నరేందర్ కు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఐదు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్నటువంటి జలపల్లి నరేందర్ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు కార్యకర్తలకు పార్టీలో ప్రాముఖ్యత ఉంటుందని నా మించిన ప్రజలు కార్పొరేషన్ పదవులు కష్టపడ్డ నాయకులకు కార్యకర్తలకే ఈ సందర్భంగా కార్యకర్తలను దిశా నిర్దేశం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు